తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

13 నవంబర్2024

సంపుటి : 02

సంచిక : 149

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna







# యువతకు స్ఫూర్తి శిఖరం

# పడిదల నవీన్ కుమార్

- సాధారణ ఉద్యోగి నుండి కంపెనీ స్థాపించే వరకు ఎదిగిన యువ కెరటం
- వందలాది మందికి ఉపాధి అవకాశాల సృష్టికర్త
- మలేషియాలో యంగ్ ఎంటర్ప్రైనర్ అవార్డు
- భవిష్యత్తును కలగని సహకారం చేసుకున్న యువ పారిశ్రామికవేత్త
- వృత్తిలో నైపుణ్యం చూపిస్తూ అంచెలంచెలుగా ఎదుగుదల
- ఎన్నో సవాళ్లను చేదించుకుంటూ విజయపథంలోకి






**వరంగల్ ప్రతినిధి, నవంబర్12(తరంగాలు):** జీవితంలో ఎన్నో విజయాలు సాధించాలనే లక్ష్యంతో ఎంతోమంది అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు.కానీ ప్రయత్నం చేయడంతో పాటు తను కన్న కలల్ని నిజం చేసుకోవాలనే పట్టుదలతో యువ పారిశ్రామికవేత్తగా ఎదిగి యువతకు స్ఫూర్తిగా నిలిచాడు పడిదల నవీన్ కుమార్.

**సాధారణ ఉద్యోగి నుండి కంపెనీ స్థాపించే వరకు ఎదిగిన యువ కెరటం**

పాలిటెక్నిక్ విద్యను అభ్యసించి సాధారణ ఉద్యోగిగా ఓ కంపెనీలో చేరిన నవీన్ కుమార్ తన కలలని సాకారం చేసుకోవాలనే ధృఢ సంకల్పంతో తన గురువు సలహాలు,స్నేహితుల ప్రోత్సాహంతో సివిల్ ఇంటిరియర్ లో మంచి పట్టున్న నవీన్ కుమార్ పి హెచ్ ఎస్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ స్థాపించి సివిల్ ఇంటిరియర్ రంగంలో అడుగుపెట్టాడు. ఓ సాధారణ ఉద్యోగిగా తను ఆగిపోకుండా తనకంటూ ఓ ప్రత్యేకత ఉండాలని పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో సాధారణ ఉద్యోగి నుండి కంపెనీ స్థాపించే వరకు ఎదిగిన యువ కెరటం నవీన్ కుమార్ పట్టుదలను నమ్ముకొని పెట్టుబడిగా మలుచుకొని నూతన ఆలోచనలతో పారిశ్రామిక రంగంలో విజయాలు సాధిస్తున్నాడు.

**వందలాది మందికి ఉపాధి అవకాశాల సృష్టికర్త**

ఒక సాధారణ పేద కుటుంబానికి చెందిన పడిదల నవీన్ కుమార్ ఉన్నతమైన ఆలోచనలతో వందలాది మందికి ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కంపెనీని స్థాపించారు.కంపెనీ స్థాపించడం మాత్రమే కాకుండా కంపెనీ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారిని వృత్తిలో నైపుణ్యత సాధించే విధంగా తీర్చిదిద్దుతూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

**మలేషియాలో యంగ్ ఎంటర్ప్రైనర్ అవార్డు**

వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండలంలోని ముత్తోజీపేట గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నవీన్ కుమార్ వర్ధన్నపేట మండలంలోని చెన్నారం గ్రామంలో స్థిరపడి హనుమకొండ జిల్లా కేంద్రంలోని శిశు మందిర్ లో పదవ తరగతి వరకు చదివి,ఆదిలాబాద్ జిల్లాలో పాలిటెక్నిక్ చదివి మెకానికల్ విభాగంలో పట్టా సాధించాడు.యువ పారిశ్రామికవేత్తగా పడిదల నవీన్ కుమార్ ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటూ విజయాలను కైవసం చేసుకున్న తనకు ఇటీవలే అంతర్జాతీయ స్థాయిలో యువ పారిశ్రామికవేత్తగా అవార్డు దక్కింది.మలేషియా దేశంలో తెలంగాణ అసోసియేషన్ 10 వ వార్షికోత్సవాలు ఇటీవలే జరిగాయి.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,మలేషియా ప్రధాని చీఫ్ అడ్వైజర్ డాటో రొమాలి ఇసాక్ చేతుల మీదుగా యంగ్ ఎంటర్ ప్రెన్యువర్ మెన్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు.

**-వృత్తిలో నైపుణ్యం చూపిస్తూ అంచెలంచెలుగా ఎదుగుదల**

పాలిటెక్నిక్ విద్యను అభ్యసించిన నవీన్ కుమార్ హైదరాబాద్ లోని విప్రో కంపెనీలో ఇంజనీర్ గా చేరి తన వృత్తి ధర్మాన్ని పాటిస్తూ నైపుణ్యతను ప్రదర్శిస్తూ అంచెలంచెలుగా ఎదిగారు.తను చేసే పనిలో ఎన్నో ప్రశంసలు అందుకొని 2012 నుండి 2016 వరకు విప్రో కంపెనీలో పని చేసి ఆ తర్వాత తానే స్వయంగా కంపెనీని స్థాపించి పట్టుదలతో ఏదైనా సాధించగలమని నిరూపించాడు. దేశ వ్యాప్తంగా పి హెచ్ ఎస్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సేవలు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ గచ్చిబౌలి లో నవీన్ కుమార్ స్థాపించిన హెచ్ ఎస్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అద్భుతమైన ఫలితాలను పొంది,కార్మికులు,ఉద్యోగులతో దేశ వ్యాప్తంగా సివిల్ ఇంటిరియర్ కాంట్రాక్టులు సాధించింది.బిజినెస్ రంగంలో అగ్రగామిగా ఉన్న విప్రో,మైక్రో సాఫ్ట్,టెక్ మహేంద్ర ,మహేంద్ర యూనివర్సిటీ,యూనిసెఫ్,సయంట్ వంటి కంపెనీలు నవీన్ కుమార్ కు క్లైంట్స్ గా ఉన్నాయి. విజయానికి మంత్రం కష్టం పట్టుదలేనని నమ్మిన నవీన్ కుమార్ భవిష్యత్తులో భారతదేశం మొత్తం తన కంపెనీ సేవలు విస్తరించేలా లక్ష్యాన్ని ఏర్పరుచుకున్నాడు.

తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

13 నవంబర్2024

సంపుటి : 02

సంచిక : 149

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## బీఆర్ఎస్ కుట్రలను సహించేది లేదు

- కలెక్టర్‌పై భౌతిక దాడి దుర్మార్గపు చర్య
- అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ లక్ష్యం
- అధికారం పోవడంతో ఉన్మాద చర్యలకు ప్రేరేపణ
- మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరిక

(తరంగాలు)హైదరాబాద్,

గచర్ల ఘటన వెనక ఎవరున్నా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. దీనివెనక బిఆర్ఎస్ నేతల హస్తం ఉందని తెలుస్తోందని, ఎవరున్నా.. ఎంతటి వారున్నా వదిలేది లేదని మంత్రి స్పష్ట చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సీఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారం పోయిందనే ఆక్రోషంతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అడ్డుకోవడం బీఆర్ఎస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. అభివృద్ధి అవరోధకులుగా బీఆర్ఎస్ నేతలు

-మిగతా 2 లో



## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు తీర్పు రిజర్వు

- పిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ముగిసిన వాదనలు
- తీర్పును రిజర్వ్ చేసిన రాష్ట్ర హైకోర్టు

హైదరాబాద్,

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. వాదనలు పూర్తి కావడంతో మంగళవారం తీర్పును రిజర్వులో పెట్టింది. దీంతో

-మిగతా 2 లో

# అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్



- అర్హత లేకున్నా కంపెనీలకు కట్టబెడుతున్నారు
- కేంద్ర ప్రభుత్వ స్కీంలో అవినీతి ప్రధాని ఏం చేస్తున్నట్లు
- త్వరలోనే పొంగులేటి, రేవంత్ రెడ్డి పదవులు పోతాయ్
- రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి
- రేవంత్‌రెడ్డిపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశా

(తరంగాలు)న్యూఢిల్లీ,

తెలంగాణ సీఎం రేవంత్ తనకు ఇష్టం వచ్చిన కంపెనీలకు అర్హత లేకున్నా టెండర్లు కట్టబెడుతన్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

-మిగతా 2 లో



## శ్రీవారికి రూ. 4.82 కోట్లు ఆదాయం

తిరమల,

తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కేవలం ఒక కంపార్టుమెంట్‌లో మాత్రమే స్వామిదర్శనానికి వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 73,917 మంది భక్తులు దర్శించుకోగా 25,161 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తుల సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీక

-మిగతా 2 లో



# 20-20 ఫార్మాట్‌లో రాజకీయాలు చేయాలి

- చంద్రబాబు, నితీశ్ లేకుంటే ఎన్డీఏ ప్రభుత్వమే లేదు
- కాంగ్రెస్ టెస్టు మ్యాచ్‌లు ఆడితే చాలదు
- భావోద్వేగాలు రెచ్చగొట్టడమే బీజేపీ పని
- ఉద్యమ సమయంలో కేసీఆర్‌కు ఫైనాన్స్ చేశా
- దాన్ని ఆయన పెట్టుబడిగా మార్చుకున్నారు
- జాతీయ మీడియా ఇంటర్వ్యూలో సీఎం రేవంత్

(తరంగాలు)హైదరాబాద్

"దేశ సార్వత్రిక ఎన్నికల్లో ఈసారి 400 సీట్లు గెలుస్తాం అని ధీమా వ్యక్తంచేసిన బీజేపీ దారు ణంగా ఓడిపోయింది. కేవలం 240 సీట్లకు పరిమితమైంది. చంద్రబాబు నాయుడు, నితీశ్‌కుమార్ లేకుంటే ఎన్డీఏ

-మిగతా 2 లో



## నేడు జార్ఖండ్ తొలిదశ పోలింగ్

- పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు నేడే ఓటింగ్
- వయనాడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటున్న ప్రియాంక

(తరంగాలు)న్యూఢిల్లీ,

రెండు రాష్ట్రాలతో పాటు, పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. నేటినుంచే అంటే బుదవారం నవంబర్ 13న జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలదశ పోలింగ్ జరగనుంది. తొలి విడత ఎన్నికల ప్రచారం సోమవారం

-మిగతా 2 లో

## ఎపికి పెట్టుబడుల వెల్లువ

- రిలయన్స్ 65 వేల కోట్ల పెట్టబడులు
- 500 ఆధునిక బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు
- సిఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం
- రిలయన్స్‌తో రెండున్నర లక్షల మందికి ఉపాధి
- అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్న సిఎం చంద్రబాబు

(తరంగాలు) అమరావతి,

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. వరుసగా భారీ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. మొన్నటికి మొన్న టాటా గ్రూప్ ఐటి సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. తాజాగా రిలయన్స్ మరో భారీ పెట్టుబడితో ముందుకు వచ్చింది. రూ.65 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు రిలయన్స్ ఎనర్జీ ముందుకు వచ్చింది. ఈ మేరకు సీఎం

-మిగతా 2 లో





## కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఢిల్లీ

అధ్వాన స్థితికి చేరుకున్న గాలిలో నాణ్యత

న్యూఢిల్లీ,

దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. గత కొన్ని రోజులుగా ఇక్కడ వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో ఉంది. గాలి నాణ్యత సూచీ అధ్వాన స్థితిలో నమోదవుతోంది. మంగళవారం ఉదయం కూడా గాలి నాణ్యత అధ్వానంగా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో గాలి నాణ్యత 355గా నమోదైంది. అశోక్ విహార్

-మిగతా 2 లో



## పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దాలి

-యువత ఈ సవాల్ ను స్వీకరించాలి

-కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపు

(తరంగాలు)హైదరాబాద్,

పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దే సవాల్‌ను స్వీకరించాలని, యువత ఈ దిశగా కృషిచేయాలని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్రీయ విద్యాలయాలు శక్తివంతమైన

-మిగతా 2 లో

# 20-20 ఫార్మాట్‌లో రాజకీయాలు చేయాలి

(మొదటి తరువాయి)

ప్రభుత్వమే లేదు. ఇది కేవలం బీజేపీ ఓటమి కాదు. కచ్చితంగా ప్రధాని మోడీ ఓటమి. ప్రతిదానికీ మోడీ ముద్ర వేశారు. మోడీ గ్యారెంటీ అని ప్రచారం చేశారు. ఆ గ్యారెంటీకి వారంటీ పూర్తయ్యిందని చెప్పడంలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఆపార్టీ 40 లోక్‌సభ స్థానాల నుంచి వంద స్థానాలకు పెరిగింది. దీన్నిబట్టి గెలిచిందీ, ఓడిందీ ఎవరో ప్రజలు అర్థం చేసుకోవాలి" అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలోని ఓ మీడియా సంస్థ మంగళవారం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు. పదేండ్లలో ప్రధాని మోడీ దేశ ప్రజల్ని ఎలా మోసం చేశారో గత ఎన్నికల్లో ప్రజలకు చెప్పగలి గామన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు వ్యతిరేకంగా పని చేసిందనీ, దాన్నీ ప్రజాక్షేత్రంలో పెట్టామన్నారు. భారత రాజ్యాంగం రద్దుకు మోడీ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు, బీజేపీ రహస్య ఎజెండాను బయటపెట్టామని వివరించారు. బీజేపీ ఎన్నికలకు ముందు చెప్పే ఎజెండా, దాన్ని అసలు ఎజెండా వేర్వేరని తెలిపారు. కేవలం ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టి, తద్వారా రాజకీయ లబ్ది పొందాలనేదే ఆపార్టీ లక్ష్యమని చెప్పారు. కానీ కాంగ్రెస్ ఎజెండా ప్రజల ముందు ఆచరణలో ఉంటుం దన్నారు. కాంగ్రెస్ ప్రేమను పంచుతుందనీ, మణిపూర్ అల్లర్ల సమయంలో రాహుల్‌గాంధీ ఇదే విషయాన్ని ప్రస్తావిస్తే, బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ ద్వారా రకరకాల కామెంట్స్ చేసిందని గుర్తుచేశారు. ప్రజలు ఏం కోల్పోతున్నారో కాంగ్రెస్‌కు తెలుస న్నారు. అయితే ప్రస్తుత రాజకీయాల్లో టెస్టుమ్యాచ్ ఫార్మాట్‌లు చాలవనీ, 20-20 ఫార్మాట్ రాజకీయాలు అవసరమని అభిప్రా యపడ్డారు. ఈ స్థితిని కల్పించింది బీజేపీనే అని వివరణ ఇచ్చారు. బీజేపీ రాజకీయం ఉంచడం లేదా ఖతం చేసేయడం అనే తీరులో ఉంటుందని విమ ర్శించారు. కానీ కాంగ్రెస్ రాజకీయంలో మానవీయ స్పర్శ, మానవతా దృక్పథం ఉంటాయని స్పష్టం చేశారు. బీజేపీ వ్యాపార రాజకీయాలు చేస్తే, కాంగ్రెస్ తాత, తండ్రులను గుర్తుపెట్టుకొని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని వివరణ ఇచ్చారు. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల గురించి అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్‌రెడ్డి సూటిగా సమాధానం చెప్పారు. కుర్చీ కోసం విభజన రాజకీయాలు దేశానికి మంచిది కాదన్నారు. కానీ మోడీ మాత్రం దీనిగురించే ఆలోచిస్తారని విమర్శిం చారు. ఆయన హయాంలో ఏనాడూ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్షలే లేవని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో విభజన రాజకీ యాలు చెల్లవనీ, ప్రజలు కచ్చితంగా స్థానిక అంశాలు, ప్రజాసంక్షేమ కార్యక్రమా లపై ఆలోచనలు చేస్తున్నారన్నారు. గాంధీ కుటుం బం అనేక త్యాగాలు చేసిందని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాంగ్రెస్‌లో గతానికి, ఇప్పటికీ తరాల అంతరం ఉందన్నారు. గతంలో అమ్మమ్మ, నానమ్మలు వంట చేసేంత వరకు రెండు మూడు గంటలు వెయిట్ చేసేవాళ్లమనీ, ఇప్పుడు అంత ఓపిక లేక స్విగ్గీలో ఆర్డర్ ఇస్తున్నామని ఉదహరించారు. రెండు నిమిషాల్లో ఆర్డర్ వస్తుంటే, అమ్మ, అమ్మమ్మ, నానమ్మలపై ఆధారపడేందుకు సిద్ధంగా లేమని అన్నారు. దేశంలోనూ స్విగ్గీ రాజకీయాలు ఎక్కువయ్యాయనీ, సరళీకరణ విధానాల అమలు తర్వాత సిద్ధాంతపరమైన రాజకీయాలు, ఆలోచనలు, అనుసంధానత తగ్గిపోయాయని వివరించారు. యువతరం కూడా తమకు ఎంత త్వరగా ఉద్యోగం వస్తుంది..ఎంత త్వరగా సంపాదిస్తాం అని ఆలోచిస్తున్నారనీ, దానికి తగినట్టే ఇప్పటి రాజకీయాలు కూడా మారాల్సిన అవసరం ఉందన్నారు. "మేం విద్యార్థులుగా ఉన్నప్పుడు మేమే వాల్ రైటింగ్ చేసేవాళ్లం. జెండాలు కట్టేవాళ్లం. ప్రదర్శనలకు వెళ్లేవాళ్లం. మా జేబులోని డబ్బులు ఖర్చుపెట్టుకొని పని చేసేవాళ్లం. కానీ ఇప్పుడు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోంది. ముఖ్యమంత్రిగా, మాజీ పీసీసీ అధ్యక్షునిగా నేను ఎక్కువగా చెప్పకూడదు. మీరే చెప్పండి. మీరే అర్థం చేసుకోండి. ఎందుకు అదంతా మారింది? దీనికి పూర్తి బాధ్యత బీజేపీదే" అని వివరించారు. బీజేపీ భావోద్వేగాలను రెచ్చగొట్టడం ద్వారా లబ్ది పొందుతున్నదంటూ ఎన్నికలకు ముందు పుల్వామా, అయోధ్య రామమందిరం వంటి ఏదో ఒక రూపం భావోద్వేగాలు రెచ్చగొడుతున్నారని ఉదహరించారు. బీజేపీకి జాతీయ ప్రయోజనాల కన్నా భావోద్వేగ రాజకీయాలు చేయడం బాగా తెలుసని విమర్శించారు.

# నేడు జార్ఖండ్ తొలిదశ పోలింగ్

(మొదటి తరువాయి)

సాయంత్రం 6గంటలతో నిలిచిపోయింది. తొలి దశలో రాష్ట్రంలోని 43 స్థానాలకు పోలింగ్ జరగనుంది. 683 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 1.37 కోట్ల మంది ఓటర్లు నిర్ణయిస్తారు. 950 పోలింగ్ బూత్‌లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓట్లు వేయనున్నారు. పోలింగ్ సిబ్బందిని హెలిడ్రాపింగ్ ద్వారా 194 పోలింగ్ కేంద్రాలకు తరలించారు. దీనితో పాటు, కర్ణాటకలోని 3 అసెంబ్లీ స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని బుద్ని, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలు, అస్సాంలోని 5 అసెంబ్లీ స్థానాలు, రాజస్థాన్‌లోని 7 అసెంబ్లీ స్థానాలు, కేరళలోని చెలక్కర అసెంబ్లీ స్థానం, వాయనాడ్ లోక్‌సభ స్థానాలకు కూడా ఎన్నికల ప్రచారం ముగిసింది. కేరళలోని

వాయనాడ్ లోక్‌సభ, చెలక్కర అసెంబ్లీ స్థానాలకు ఇదేరోజు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. రెండు చోట్లా నవంబర్ 13న పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాయనాడ్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె ముందు ఎల్‌డీఎఫ్ సత్యన్ మొకేరిని అభ్యర్థిగా నిలబెట్టారు. నవ్య హరిదాస్‌ను బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. వాయనాడ్‌లో ఎన్నికల ప్రచారం చివరి రోజున ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటన నిర్వహించారు. 35 సంవత్సరాలుగా ప్రచారం చేస్తున్నానని, అయితే ఇది తన జీవితంలో అత్యంత సంతోషకరమైన ప్రచారమని ప్రియాంక అన్నారు. వయనాడ్‌లో ఎక్కడికి వెళ్లినా, తనకు అపారమైన ప్రేమ లభించిందని, ప్రచారమంతా ప్రజల ప్రేమ తనలో శక్తిని నింపిందన్నారు. కేరళవాసుల గొంతుకగా పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని ప్రియాంక అన్నారు. కలిసిన ప్రతి వ్యక్తి తనకు స్ఫూర్తినిచ్చారని, వాయనాడ్‌లో భారతదేశ సౌందర్యాన్ని చూశానన్నారు. మా అన్నయ్యను విడిచిపెట్టడం బాధగా ఉన్నప్పటికీ, అంకితభావంతో వాయనాడ్ ప్రజల కోసం పోరాడటానికి ఇక్కడకు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు ప్రియాంక. కర్ణాటకలోని షిగ్గావ్, చన్నపట్న, సండూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో అయా నియోజకవర్గాల్లో ప్రచారం ముగిసింది. షిగ్గాంలో 8 మంది, చన్నపట్నంలో 31 మంది, సండూర్‌లో 6 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. షిగ్గావ్ నుంచి మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై కుమారుడు భరత్‌ను బీజేపీ పోటీకి దింపింది. కాంగ్రెస్ అభ్యర్థి యాసిర్ అహ్మద్ ఖాన్ పఠాన్ పై భరత్ పోటీ చేస్తున్నారు. సండూర్‌లో బంగారు హనుమంత్‌ను బీజేపీ అభ్యర్థిగా నిలబెట్టింది. ఆయన కాంగ్రెస్‌కు చెందిన అన్నపూర్ణతో తలపడుతున్నారు. అదే సమయంలో ఎన్డీయే మిత్రపక్షం జేడీఎస్ చన్నపట్నం నుంచి నిఖిల్ కుమారస్వామిని బరిలోకి దింపింది. ఆయన కాంగ్రెస్ సీనియర్ నేత సీపీ యోగీశ్వర్‌తో తలపడనున్నారు. ఇకపోతే బుధవారమే నవంబర్ 13న మధ్యప్రదేశ్‌లోని బుద్ని, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీనికి సంబంధించిన ఎన్నికల ప్రచారాన్ని సోమవారం సాయంత్రం 6 గంటలకు నిలిపివేశారు. విదిశా మాజీ ఎంపీ రమాకాంత్ భార్గవను బుద్నీ నుంచి బీజేపీ పోటీకి దింపింది. ఆయన ముందు కాంగ్రెస్ మాజీ మంత్రి రాజ్‌కుమార్ పటేల్ ఉన్నారు. విజయ్‌పూర్‌లో బీజేపీ అభ్యర్థి రాంనివాస్ రావత్ కాంగ్రెస్ సీనియర్ నేత ముఖేష్ మల్హోత్రాతో తలపడుతున్నారు. నవంబర్ 13న అస్సాంలోని 5 స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో వీటిలో ప్రచారం నిలిచిపోయింది. ఉప ఎన్నికలు జరగనున్న స్థానాలు ధోలై (రిజర్వ్‌డ్), సిడ్లీ (రిజర్వ్‌డ్), బెహలి, బొంగైగావ్ మరియు సంగురి. ఈ స్థానాలకు మొత్తం 34 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ధుబ్రీ ఎంపీ రకీబుల్ హుస్సేన్ కుమారుడు తంజీల్‌ను సంగురి స్థానానికి కాంగ్రెస్ పోటీ చేసింది.

# అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్

(మొదటి తరువాయి)

అన్నారు. రాష్ట్రానికి కేటాయించిన రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్ల అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని చెప్పారు. సీఎంగా ఉండి రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. అర్హత లేకపోయినా శోధా కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని చెప్పారు. రూ.1,137 కోట్లకు సంబంధించిన పనులు ఆ కంపెనీకి ఇచ్చారన్నారు. 2021-22లో శోధా కన్‌స్ట్రక్షన్ నికర ఆదాయం రూ.2.2 కోట్లు మాత్రమేనని, అలాంటి కంపెనీకి రూ.800 కోట్ల టెండర్లు ఎలా చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టెండర్లు రద్దు చేయాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. అమృత్ పథకం టెండర్లకు సంబంధించి వెబ్‌సైట్‌లో వివరాలు లేవని, కేంద్రం స్కీమ్‌లో అవినీతి జరిగితే ప్రధాని మోదీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోదీ స్వయంగా ఆరోపించారు. మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రేవంత్ తన బావమరిదికి అమృతం పంచి.. కొడంగల్ ఫార్మాతో ప్రజలకు విషం ఇస్తున్నారని చెప్పారు. కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు అప్పగిస్తే అధికార దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని వెల్లడించారు. ఆర్ఆర్ అంటే రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ట్యాక్స్ అని చెప్పారు. రాహుల్, కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారిందన్నారు. రాష్ట్రంలో తప్పులు జరుగుతున్నాయని ఆధారాలతో వివరాలు ఇస్తున్నామని తెలిపారు. అల్లుడి కోసం కొడంగల్‌ను బలిపెట్టే పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అందుకే కొడంగల్‌లో తిరుగుబాటు మొదలైందన్నారు. రుణమాఫీ, రైతుబంధుకు డబ్బులు లేవంటున్నారు. మహారాష్ట్రలో సిగ్గులేకుండా రూ.300 కోట్ల తెలంగాణ సొమ్ముతో ప్రకటనలు ఇచ్చారని విమర్శించారు. పొంగులేటి కంపెనీకి రూ.4,300 కోట్ల పనులు అప్పగించారని చెప్పారు. రేవంత్ సర్కార్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

# ఎపికి పెట్టుబడుల వెల్లువ

(మొదటి తరువాయి)

చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ, రిలయన్స్ ఇండస్ట్రీస్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలో 500 ఆధునిక బయోగ్యాస్ ప్లాంట్‌లను రిలయన్స్ ఏర్పాటు చేయనుంది. రిలయన్స్ పెట్టుబడులతో రాష్ట్రంలో 2.5 లక్షల మందికి ఉపాధి కలిగే అవకాశం ఉంది. గత నెలలో రిలయన్స్ ఛైర్మన్ ముకేష్ అంబానీ, రిలయన్స్ క్లీన్ ఎనర్జీకి నేతృత్వం వహిస్తోన్న అనంత్ అంబానీని లోకేష్ ముంబయిలో కలిశారు. గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఎనర్జీ రంగాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను మంత్రి వారికి వివరించారు. ఏపీలో పెట్టుబడులకు పూర్తిస్థాయి రోడ్ మ్యాప్‌తో మంగళవారం సీఎం చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది. రిలయన్స్ సంస్థతో ఒప్పందం కుదరడంపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధిలో ఇవాళ చాలా ముఖ్యమైన రోజు అని పేర్కొన్నారు. ప్రాజెక్టు మూడేళ్లలో పూర్తి కావాలని.. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్నారు. ఒక్కో బయోగ్యాస్ ప్లాంట్‌ను రూ.131 కోట్లతో నిర్మిస్తారని చెప్పారు. 500 బయోగ్యాస్ ప్లాంట్లకు గాను రూ.65వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని సీఎం చెప్పారు. ఈ భేటీలో సీఎం చంద్రబాబు, రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని చంద్రబాబు రిలయన్స్ ప్రతినిధులకు భరోసా కల్పించారు. అనంతరం ఏపీలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ ఎనర్జీ గ్రూప్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు సమక్షంలో రిలయన్స్ ఎనర్జీ గ్రూప్, ఏపీ విద్యుత్ శాఖ మధ్య అగ్రిమెంట్ కుదిరింది. ఏపీలో రిలయన్స్ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంపై మంత్రి నారా

లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం సంతోషంగా ఉందన్నారు. ఏపీకి రూ.65 వేల కోట్ల మేజర్ ప్రాజెక్ట్ రావడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలోని యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. వీటితో పాటు త్వరలోనే మరిన్ని పెట్టుబడులు వస్తాయని పేర్కొన్నారు.

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు తీర్పు రిజర్వు

(మొదటి తరువాయి)

తెలంగాణ హైకోర్టు నిర్ణయంపై రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గతేడాది నవంబర్ నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి ఆ తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి వెళ్లిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై షెడ్యూల్ ఖరారు చేయాలని అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సింగల్ బెంచ్ ఆదేశాలను అసెంబ్లీ కార్యదర్శి డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేసే అధికారం న్యాయస్థానాలకు లేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ దాఖలు చేసిన పిటిషన్?పై సోమవారం (నవంబర్ 12) ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్?పై తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో న్యాయస్థానం ఎలాంటి తీర్పు వెలువరిస్తుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## బీఆర్ఎస్ కుట్రలను సహించేది లేదు

(మొదటి తరువాయి)

తయారయ్యారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ రోజు ఈ విధంగా వ్యవహరించలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రగతికి పరిశ్రమలు ఎంతో ముఖ్యమని.. ఇందులో భాగంగానే ప్రభుత్వం పరిశ్రమలను ఏర్పాటు చేస్తుంటే బీఆర్ఎస్ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ విధానాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఉపేక్షించమని తేల్చి చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనపై కచ్చితంగా సమగ్ర విచారణ చేస్తామని చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనలో కుట్రదారులెవరు.. తప్పుదోవ పట్టించి కలెక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లింది ఎవరనే దానిపై సమగ్ర విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరూ ప్రయత్నించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు, ప్రజలకు ఏమైనా అభ్యంతరం ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో చెప్పొచ్చని.. ఇలా అధికారులపై భౌతికి దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. సమస్యలపై ప్రజాస్వామిక పద్దతిలో ముందుకెళ్తున్నామన్నారు. రైతులను సభాస్థలికి రాకుండా కొందరు అడ్డగించారని.. దీంతో రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ వెళ్లాడని.. ఈ క్రమంలోనే పథకం ప్రకారం అధికారులపై దాడి చేశారని చెప్పారు. అప్రజాస్వామికంగా దాడులు చేస్తే సహించమని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.

## శ్రీవారికి రూ. 4. 82 కోట్లు ఆదాయం

(మొదటి తరువాయి)

హుండీకి రూ. 4. 82 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఎస్.సత్య నారాయణ ప్రమాణం రాష్ట్ర దేవాదాయ శాఖ సెక్రటరీ, కమిషనర్ ఎస్.సత్యనారాయణ టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యుడిగా తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయంలోని బంగారు వాకిలి వద్ద టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు.

## కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఢిల్లీ

(మొదటి తరువాయి)

వద్ద 367, ద్వారకా సెక్టార్ 8 వద్ద 390, డీటీయూ వద్ద 366, జహంగిరిపురిలో 417, లోధి రోడ్డులో 313, ముండ్కాలో 404, నజఫ్‌గఢ్‌లో 355, నరేలాలో 356, ఆనంద్ విహార్‌లో 403, ప్రతాప్‌గంజ్‌లో 371, పూసాలో 320, ఆర్‌కే పురంలో 365, రోహిణిలో 415, షాదీపూర్‌లో 359, వివేక్ విహార్‌లో ఏక్యూఐ లెవల్స్ 385గా నమోదయ్యాయి. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో రాజధాని వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. శ్వాస తీసుకోవడం వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాజధానిలో కాలుష్య స్థాయిలు ప్రమాదకరంగా మారుతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితికి దీర్ఘకాలిక పరిష్కారాన్ని చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. 'గత 25 ఏళ్లుగా ఢిల్లీలోనే ఉంటున్నాను. ఇటీవలే కాలంలో రాజధానిలో కాలుష్యం తీవ్రమవుతోంది. ప్రభుత్వం క్రాకర్స్‌పై మాత్రమే ప్రధానంగా దృష్టి పెడుతోంది. అయితే, దీనికి ప్రధాన కారణం సమీప రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడమే' అని కర్తవ్య పథ్ వద్ద వరుణ్ అనే వ్యక్తి అన్నారు. మరో ఢిల్లీ నివాసి అంకిత్ సచ్‌దేవా మాట్లాడుతూ.. రాజధానిలో సౌకర్యాల కోసం ప్రభుత్వానికి పన్నులు కడుతున్నామన్నారు. అయినప్పటికీ ఈ పరిస్థితి ఉందన్నారు. నగరంలో కాలుష్య నివారణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దాలి

(మొదటి తరువాయి)

మినీ ఇండియా లాంటివని, ప్రతీ పాఠశాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుందని కిషన్‌రెడ్డి అన్నారు. తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఏక్తా పర్వ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఏక్ భారత్ శ్రేష్ట్ కార్యక్రమం కింద భిన్న సంస్కృతులను ఏకం చేసే కృషి జరుగుతుందని చెప్పారు. రాష్ట్రీయ ఏక్తా పర్వ్ లాంటి కార్యక్రమాలు దేశాన్ని సాంస్కృతికంగా ఏకం చేయడానికి దోహదం చేస్తాయన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారటంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వాతంత్యం÷-ర అనంతరం కూడా దేశంలో సాంస్కృతిక సమగ్రత పటిష్ఠంగా ఉందన్నారు. దేశ యువశక్తిని నైపుణ్యాలతో సుసంపన్నం చేయడానికి ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయన్నారు. దేశంలోని 25 రాష్ట్రాలకు చెందిన సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించే కళలు, ఆచార వ్యహారాలను ప్రతిబింబించే స్టాళ్లను ఆయా రాష్ట్రాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్‌కుమార్, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కమిషనర్ నిధి పాండే, హైదరాబాద్ రీజన్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ సహాయ కమిషనర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.




## శీతాకాలంలో వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**-శీతల పానీయాలు చల్లటి ఆహార పదార్థాలు తీసుకోకూడదు**

**-నల్లబెల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి రవీందర్**



**నల్లబెల్లి,నవంబర్ 12 (తరంగాలు):** నల్లబెల్లి మండల ప్రజలు శీతాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఆస్తమా వ్యాధిగ్రస్తులు వైద్య సిబ్బంది సూచనలు పాటించాలని నల్లబెల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పగటి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో చలి తీవ్రత పెరిగి అనేక రకాల జబ్బులు వచ్చే ప్రమాదం ఉన్నందున చిన్నపిల్లలు,వృద్ధులు,ఆస్తమా వ్యాధిగ్రస్తులు,వైద్య సిబ్బంది సూచనలను తూచా తప్పకుండా పాటించి ఆరోగ్యంగా ఉండాలని మండల ప్రజలకు తెలియజేశారు.ఇందులో భాగంగా వృద్ధులు,చిన్న పిల్లలు,ఆస్తమా వ్యాధిగ్రస్తులు. ఉదయం 10 గంటల లోపు సాయంత్రం ఐదు గంటల తర్వాత బయటకు వెళ్లకూడదన్నారు. సాధ్యమైనంతవరకు చలి కోటు ( స్వెటర్ ) ధరించి ఆరు బయటకు వెళ్లాలన్నారు. శీతల పానీయాలు మరియు చల్లటి ఆహార పదార్థాలు తీసుకోకూడదని, వేడిపానియాలు ఎప్పటికప్పుడు తయారు చేసుకున్న వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు.ఎలాంటి అనారోగ్య పరిస్థితులు తలెత్తిన వెంటనే ప్రభుత్వ వైద్యులను సంప్రదించడం తోపాటు ఆస్తమా వ్యాధిగ్రస్తులు ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు సూచనలను పాటించి తగు చికిత్స తీసుకోవాలన్నారు.ప్రభుత్వ వైద్యశాలలో అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉండడంతో పాటు వైద్యాధికారులు అందుబాటులో ఉంటారన్నారు.ఎప్పటికప్పుడు వైద్యులు,వైద్య సిబ్బంది సలహాలు పాటించి శీతాకాలంలో మండల ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## సమగ్ర కుటుంబ సర్వే వేగవంతం చేయాలి





**-ప్రజలు ధృవపత్రాలు ఉంచుకునే విధంగా గ్రామాలలో టామ్... టామ్ వేయించాలి..**

**-గ్రామాలలో జరిగే సర్వే తీరును పరిశీలించిన**

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ఆర్సీ, నవంబర్ 12(తరంగాలు):** సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు చూపించేందుకు ప్రజలు ఆధార్,రేషన్ కార్డు,పట్టాదారు పాస్ పుస్తకం వంటివి సిద్ధంగా ఉంచుకునేలా గ్రామాలలో టామ్,టామ్ వేయించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.సామాజిక, ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మంగళవారం ఆమె నల్గొండ జిల్లా ,నిడమనూరు మండలం లోని పలు గ్రామాలలో సర్వే తీరును తనిఖీ చేశారు. ముందుగా నిడమనూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వీధిలో సర్వే నిర్వహిస్తున్న ఇండ్లకు వెళ్లి ఎన్యూమరేటర్ చంద్రకళతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని ఇండ్లు సర్వే చేశారని ? ఇంకా ఎన్నీ ఉన్నాయని ? ఆ బ్లాక్లో మొత్తం ఎన్ని ఇండ్లు ఉన్నాయని ? వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎవరైనా ప్రజలు ఇండ్లలో



లేనట్లయితే వారు ఎక్కడ నివాసం ఉంటే అక్కడ రాష్ట్రంలో ఎక్కడైనా నమోదు చేయించుకోవచ్చని, అయితే సర్వే నుండి ఏ ఒక్కరు మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. మండలంలో సర్వే నెమ్మదిగా నడుస్తున్నదని, అందువల్ల వేగవంతం చేయాలని తహసిల్దార్ కృష్ణ చారి,ఎంపిడిఓ వెంకటేశం, స్పెషలాఫీసర్ కృష్ణవేణి లను ఆదేశించారు.సూపర్వైజర్లు వారి పరిధిలోని గ్రామాల వారిగా, అలాగే ఇండ్లవారిగా జాబితాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.అనంతరం వల్లభాపురం గ్రామంలో సర్వే తనిఖీ సందర్భంగా ఇప్పటివరకు అక్కడ తక్కువ ఇండ్లు సర్వే చేయడంపై పంచాయతీ కార్యదర్శి మోహన్ ను సర్వేను వేగవంతం చేయాలని, అలాగే ఆధార్,రేషన్ కార్డ్, ధరణి పాస్ బుక్ వంటివి ప్రజలు సిద్ధంగా ఉంచుకునేలా గ్రామంలో టామ్,టామ్ వేయించాలని,ఈ విషయాలు ముందే ప్రజలకు తెలియజేస్తే ఎన్యుమరేటర్ వెళ్లే సమయానికి వీటన్నిటినీ సిద్ధంగా ఉంచుకుంటారని ఆదేశించారు. ప్రతి ఎన్యుమరేటర్ ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు తప్పనిసరిగా ధరించాలని ఆదేశించారు.ఆ తర్వాత ఇదే మండలం తుమ్మడం గ్రామంలో సర్వే ను తనిఖీ చేయగా, సూపర్వైజర్ శ్రీనివాస్ పని తీరు సరిగా లేకపోవడం, సర్వే పూర్తి నెమ్మదిగా నడుస్తుండడం, మూడు రోజుల్లో 30 ఇండ్లు చేయలేకపోవడం, వంటి కారణాలతో వెంటనే సూపర్వైజర్ ను మార్చాలని, అతని రెమ్యునరేషన్ ఆపివేయాలని స్పెషలాఫీసర్, తహసిల్దార్ ను ఆదేశించారు అనంతరం రాజన్న గూడెం గ్రామంలో సర్వేను పరిశీలించారు. అక్కడి ఎన్యుమరేటర్ గంగరాజు కుటుంబ యజమానుల నుండి సమాచార సేకరణలో ఇబ్బంది పడుతున్నారని గమనించి మరోసారి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు సర్వేపై పూర్తి అవగాహన కల్పించాలని తహసిల్దార్, ఎంపీడీవోలను ఆదేశించారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం.

**-మాలమహానాడు జిల్లా కార్యదర్శి కూనమళ్ళ కమలాకర్**



**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 12 (తరంగాలు):** ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం అని మాలమహానాడు జిల్లా కార్యదర్శి కూనమళ్ళ కమలాకర్ అన్నారు.మంగళవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో మాలమహానాడు ముఖ్యకార్యకర్తల సమావేశం నర్సంపేట మండల అధ్యక్షులు అశోద నర్సింగం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి మాలమహానాడు జిల్లా కార్యదర్శి కూనమళ్ళ కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దళిత బంద్ 10 లక్షలు కాదు 12 లక్షలు ఇస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం దళిత బంధు అడుగుతున్న దళితులను, దళిత బందుకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే హుజురాబాద్ కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయడం,దౌర్జన్యంగా అతనిపై దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు...?దళితుల పట్ల చిన్నచూపు చూస్తున్న ఈ ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధి చెప్తామని హెచ్చరించారు.దళితుల ఓట్లతో గెలిచిన ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే రెండవ విడత దళిత బంద్ పది లక్షల రూపాయలు ఇచ్చి దళితుల పట్ల వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని హితువు పలికారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఉపాధ్యక్షుడు పోతరాజు నరసయ్య, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు కడగండ్ల యాకయ్య, కోతి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## పంట అవశేషాలు తగలబెట్టకుండ "భూమిలో కలియదున్నాలి"

**-మండల వ్యవసాయధికారి రామడుగు వాణి**



**పాలేరు ఆర్సీ,నవంబర్ 12(తరంగాలు):** రైతు సోదరులు పంట అవశేషాలు తగలబెట్టకుండ భూమిలో కలియదున్నాలని మండల వ్యవసాయధికారి రామడుగు వాణి అన్నారు.కూసుమంచి మండలం మల్లాయిగూడెం గ్రామంలో వరి పంట అవశేషాలను తగలబెట్టిన పంట క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంట కోతలు పూర్తయిన తర్వాత మిగిలిన అవశేషాలను అక్కడక్కడ తగలబెట్టడం గమనించడం జరిగిందన్నారు.ఈ విధంగా చేయడం వలన భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోవడమే కాకుండా సేంద్రియ కర్బనం కూడా దెబ్బతింటుందని తెలియజేశారు.ఈ విధంగా తగలబెట్టడం ద్వారా వాతావరణ కాలుష్యం పెరగడంతోపాటు భూమి యొక్క భౌతిక స్థితి కూడా దెబ్బతింటుంది.ఇలా చేయటం వలన భూమిలొ సేంద్రియ పదార్థం పెరిగి నేల గుళ్ళబారుతుంది.వరి పంటలో ఒక ఎకరంలోని పంట అవశేషాలను నేలలో కలియదున్నడం ద్వారా 36.8శాతం కార్బన్,నత్రజని 1శాతం ,భాస్వరం 0.06శాతం భూమిలో కలుస్తుందన్నారు. అదే విధంగా ఒక ఎకరంలోని వరి పంట అవశేషాలను కాల్చడం ద్వారా 920-1380 కేజీల సేంద్రియ కర్బనం,25-3 7.5 కేజీల నత్రజని,1.5 -2.25 కేజీల భాస్వరం ,62.5-93.75 కేజీల పొటాష్ గాలిలో కలిసిపోతుందని తెలియజేశారు.కావున రైతులు పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి రామడుగు వాణి, రైతులు పాల్గొన్నారు.

## ఆర్ డి ఓ కలిసిన కాంగ్రెస్ నాయకులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా నూతనంగా ఆర్ డి ఓ గా కృష్ణారెడ్డి బాధ్యత స్వీకరించిన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దానవత్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి.

# ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు పరచాలి

**-ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కంటిపూడి అరుణ్ మాదిగ**



**కేసముద్రం, నవంబర్ 12, (తరంగాలు):** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కేసముద్రం మండలం కాల్వల గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కంటిపుడి అరుణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుపెల్లి అనిల్ కుమార్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో సుప్రీం కోర్టు తీర్పు తరువాత ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వెంటనే అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు మాట ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారన్నారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగాల నియామకాలు చేపట్టడం అంటే మాదిగలను మోసం చేయడమే అన్నారు.కమిటీలు,కమిషన్ల పేరిట కాలయాపన చేస్తూ ప్రభుత్వం పబ్బం గడుపుతున్నదనీ ఆరోపించారు.ఈ నెల 16వ తేదీన కేసముద్రం మండల కమిటీ ఎన్నుకోవడం జరుగుతుందనీ,కావున గ్రామంలోని మాదిగలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మురగుండ్ల యాదగిరి మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షులు యుగంధర్ మాదిగ,మూరగుండ్ల గాలన్న మాదిగ,కండిపటి పెద్ద వెంకన్న మాదిగ,జల్లె హరీష్ మాదిగ,జల్లే యాకయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడలలో ఏకశిల ఆణిముత్యాలు

**-విజేతలను అభినందించిన ఏకశిల విద్యా సంస్థల చేర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి**




**వర్ధన్నపేట,నవంబర్ 12(తరంగాలు):** ఐనవోలు మండలం,ఖమ్మం హైవెలోని ఏకశిల సి.బి.ఎస్.ఇ. అండ్ స్టేట్ స్కూల్స్ విద్యార్థులు జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని విజయం సాధించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యా సంస్థల చేర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి విజేతలను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏకశిల విద్యా సంస్థల అధినేత డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, విద్యతో పాటు విద్యార్థుల ఆల్ రౌండ్ డెవలప్మెంట్ లక్ష్యంగా ఏకశిల విద్యా సంస్థలు పని చేస్తున్నాయన్నారు. ఆ తర్వాత స్టేట్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ జి ఎఫ్ ఐ )వారు నిర్వహించిన ఫుట్ బాల్,హాండ్ బాల్,హాకీ,బేస్ బాల్,బాల్ బ్యాడ్మింటన్, కరాటే,రెజ్లింగ్, క్రీడా విభాగాలలో రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న మరియు విజయం సాధించిన విద్యార్థులను డా.గౌరు తిరుపతి రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్స్ తో సన్మానించారు. నెట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా,ఒలింపిక్ అసోషియేషన్, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నెట్ బాల్ క్రీడలో జాతీయ స్థాయిలో ఎంపికైన 9 వ. తరగతికి చెందిన జి. నాగరాజుని మెమొంటో, సర్టిఫికేట్ ఇచ్చి దుశ్శాలువాతో ఘనంగా అభినందించి, ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.డి.బాబా, వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవి కిరణ్, స్టాఫ్ ఇన్ చార్జీలు, పి.ఇ.టి.లు నర్సయ్య, నరేశ్, రవీందర్, మనోజ్, రాజేష్, రజినీకర్, ప్రేమ్, సుభాష్, కళ్యాణి,రజిత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ద్విగ్విజయం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో బహుకరణ



**కేసముద్రం,నవంబర్ 12, (తరంగాలు):** ఇంటికన్నె ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఫోటో బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజులపాటి మల్లయ్య, అయిత సారయ్య, వర్దేల్లి వెంకటేశ్వర్లు,రాజులపాటి ఉప్పలయ్య, అమరాజు అశోక్ ,యూత్ కాంగ్రెస్ సభ్యులు బళ్ళోహరీష్ వర్ధిల్లి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## నాయిని రాంరెడ్డి కుటుంబానికి 5000/-ఆర్థిక సహాయం

**-అందించిన పాల సంఘం చైర్మన్ వస్తూపుల మరియమ్మ**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో గత కొంత కాలంగా పాల సంగంలో పనిచేస్తున్న నాయిని రాంరెడ్డి అనారోగ్య కారణంగా కొద్ది రోజుల క్రితం చనిపోయారు.వారి కుటుంబానికి పాలసంగం చైర్మన్ వస్తూపుల మరియమ్మ 5000 రూపాయలు పాల సంగం నుంచి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోలిపురం నరసింహారెడ్డి,నాయిని రోషిరెడ్డి, వంటిపేంటి నర్సిరెడ్డి,వంటిపెంటి పద్మారెడ్డి,సోలిపురం నవీన్ రెడ్డి, బొల్లెపల్లి శంకర్,నాయిని పుల్లారెడ్డి, పెసరికాయల నర్సిరెడ్డి,మరియు వేతన కార్యదర్శి పాలగాని పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ కలెక్టర్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**-అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి విజయ్ కుమార్**



**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 12 (తరంగాలు):** విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ ప్రతీక్ జైన్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ అన్నారు.మంగళవారం నర్సంపేట పట్టణంలోని తన కార్యాలయంలో పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని,విధి నిర్వహణలో ఉన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్ ను కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి,కొండగల్ డెవలప్మెంట్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడి చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై వెంటనే స్పందించి దోషులు ఎంతటి వారైనా చట్ట పరిధిలో శిక్షలు విధించాలని,జిల్లా అత్యున్నత అధికారి అయిన కలెక్టర్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో జిల్లా కలెక్టర్లు జిల్లా మెజిస్ట్రేట్లకు రక్షణ కల్పించాలని అదే విధంగా ప్రభుత్వ అధికారులకు రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని కలిసిన

**-బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్**



**చెన్నారావుపేట,నవంబర్ 12(తరంగాలు):** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ కలిశారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తన కంటికి గాయపడగా ఇటీవల తన కంటికి శస్త్ర చికిత్స జరిగింది.మంగళవారం వారి స్వగ్రామమైన నల్లబెల్లిలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగృహానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

# అధికారులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు విక్రమ్ కుమార్**



**వర్ధన్నపేట ప్రతినిధి,నవంబర్12(తరంగాలు):** వికారాబాద్ జిల్లా లగచెర్ల గ్రామంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి,తహశీల్దారులపై దాడులకు పాల్పడిన దుండగులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు విక్రమ్ కుమార్ డిమాండ్ చేశారు.లగచెర్లలో జరిగిన దాడికి నిరసనగా మంగళవారం ఐనవోలు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ కె విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్బంగా తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు విక్రమ్ కుమార్ మాట్లాడుతూ అధికారులపై దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్-నాన్ గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ) హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య మాట్లాడుతూ ఒక జిల్లా కలెక్టర్ స్థాయి అధికారికే భద్రత లేని పరిస్థితి నెలకొంది అంటే చిన్న స్థాయి ఉద్యోగుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.ఈ సంఘటనపై ఉన్నత అధికారులు,రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా పోలీస్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ కె అనిల్ కుమార్,మండల గిర్దావర్ ఆర్ రాణి,అదనపు గిర్దావర్ ఎం మల్లయ్య,జూనియర్ సహయకులు బి రమేష్,ఎండీ మొహినొద్దీన్,జె విజయ,బి జయశ్రీ, ఎం సాంబరాజు,ధరణి ఆపరేటర్ ఎం సత్య,చైన్ మెన్ జి ఐలయ్య,గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కడియం



**జఫర్గడ్ నవంబర్ 13(తరంగాలు):** శాసన సభ్యులు కడియం శ్రీహరి మండలం కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. అందులో భాగంగా మండలం లోని తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు జఫర్గడ్ మాజీ ఎంపీపీగుజ్జరి రాజు -స్వరూప దంపతుల చిన్న కుమార్తె మానసరాజేష్ కు సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కును కడియం శ్రీహరి చేతుల మీదుగా అందుకున్నారు.అలాగే తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అన్నెపు పద్మ-అశోక్ కూతురు పల్లవి చెక్కును అన్నెపు అశోక్ కడియం శ్రీహరి చేతుల మీదుగాఅందుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారు, పార్టీ నేతలు, అధికారులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి బియ్యం పంపిణి

**-గంగాపురం ఎల్లయ్య కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్**




**ఆలేరు ఆర్సీ, నవంబర్ 12(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో గంగాపురం ఎల్లయ్య మృతి చెందడం జరిగింది.ఆయన మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్ సహకారంతో వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శులు జివిలికపల్లి వెంకటేష్, కాదూరి ఎలెందర్ , సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు , యూత్ అధ్యక్షులు బొట్ల మహేష్ , వంగపల్లి నరేష్, బొట్ల ప్రశాంత్ , బందెల శ్రీధర్, కొల్లూరి నర్సింగరావు, బాలకృష్ణ, వంగపల్లి సురేష్, కొల్లూరి రాజు, బొట్ల కృష్ణ, కొల్లూరి మధు, రాములు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో మెరిసిన తూల్ల నిధిలా నేహా

**-అండర్-9 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన అల్ఫోర్స్ విద్యార్థిని**

**-అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి పలువురి అభినందనలు**



**వర్ధన్నపేట ప్రతినిధి,నవంబర్12(తరంగాలు):** వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో వర్దన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన తూల్ల నిధిలా నేహా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది.వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న తూల్ల నిధిలా నేహా అనే విద్యార్థిని గోవాలోని కరస్వడా లోని పెడ్డెమ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో వరల్డ్ ఫునాకొషి షొటోఖాన్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 7 నుండి 10 వ తేదీ వరకు నిర్వహించిన పద్నాలుగవ ఎఫ్ ఎస్ కె ఏ వరల్డ్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో అండర్-9 విభాగంలో బంగారు పతకాన్ని సాధించింది.గ్రాండ్ మాస్టర్ హన్షి కెవిన్ ఫునాకొషి,టోర్నమెంట్ ప్రెసిడెంట్ హన్షి హసన్ ఎం ఇస్మాయిల్,టోర్నమెంట్ డైరెక్టర్ హన్షి జోస్ చాగస్,టోర్నమెంట్ కో ఆర్డినేటర్ సెన్సీ సునీల్ చౌహాన్ చేతుల మీదుగా నిధిలా నేహా కు గోల్డ్ మెడల్ అందజేశారు.వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన విద్యార్థిని నిధిలా నేహాను పాఠశాల యాజమాన్యం, గ్రామస్థులు,అభినందనలు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం యాదగిరిగుట్ట పద్మశాలి భవనంలో గురువారం



**తరంగాలు,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులకు పట్టణ శాఖ అధ్యక్ష కార్యదర్శులకు వివిధ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులకు క్రియాశీలక సభ్యులకు అనుబంధ సంఘ నాయకులకు అందరికీ నమస్కారములు.తేదీ 14. 11.2024 గురువారం రోజున ఉదయం 11-00 గంటలకు యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో పద్మశాలి సంఘ భవనంలో తెలుగుదేశం పార్టీ ఆలేరు నియోజకవర్గం సభ్యత్వ నమోదు కార్యక్రమం కలదు. ఇట్టి కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పోలిట్ బ్యూరో మెంబర్ బక్కిని నరసింహులు గారు జాతీయ అధికార ప్రతినిధి తిరుమల తిరుపతి పాలకమండలి సభ్యులు నన్నూరు నర్సిరెడ్డి గారు భువనగిరి పార్లమెంటరీ పార్టీ అడా కమిటీ కన్వీనర్ కుందారపు కృష్ణా చారి పాల్గొంటున్నారని తెలియజేస్తున్నాను. వంద రూపాయలు చెల్లించి రెండు సంవత్సరాల కాల పరిధిలో ఐదు లక్షల ప్రమాద బీమాను పొందాలని అత్యధిక సంఖ్యలో పాల్గొని సభ్యత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలేరు నియోజకవర్గం సమన్వయకర్త, భువనగిరి పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులు రేగు బాల నర్సయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్ ప్రధాన కార్యదర్శి కళ్లెం బాబురావు గౌడ్ భువనగిరి పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గుండా భాస్కర్ పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి ముకర్ల శ్రీశైలం యాదవ్ ఎడపల్లి సత్తయ్య ముడుగుల రాములు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యేవరకు ఉద్యోగ నియామకాలు చేపట్టొద్దు



**వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్12(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఆమలు పూర్తయ్యేంత వరకు ఉద్యోగ నియమాకాలను చేపట్టొద్దని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం వర్దన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి పక్క రాష్ట్రంగా ఉన్న కర్ణాటక రాష్ట్రం కూడా ఇటీవల ఆ రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంత వరకు ఉద్యోగ నియమాకాలు నిలిపివేస్తామని తీర్మానం చేసినట్లు తెలిపారు.కర్ణాటక రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగ నియమాకాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నామని,లేని పక్షంలో అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాదులో సమావేశమై ముఖ్యమంత్రి చర్యలను ఖండిస్తూ కార్యాచరణ సిద్ధం చేసేందుకు కూడా వెనకాడమని స్పష్టం చేశారు.మాదిగలకు న్యాయం జరిగేంత వరకు పెద్ద ఎత్తున ప్రజాస్వామిక ఉద్యమాలను నడిపిస్తామని అన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య,జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్,జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద,వర్ధన్నపేట పట్టణ నాయకులు చింత మురళి,వర్ధన్నపేట మండల కన్వీనర్ మంద అమరేందర్,తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన యూనియన్ సభ్యులు



**రఘునాథపల్లి, నవంబర్,12(తరంగాలు)** రఘునాథపల్లి మండలం కోమల్ల టోల్ ప్లాజా వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వై.కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు టోల్ ప్లాజా సమస్యలపై వివరించగా టోల్ ప్లాజా సిబ్బంది వారి సమస్యలపై సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ సమీర్ అలీ, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి పృథ్వీరాజ్, జనరల్ సెక్రెటరీ గడ్డం కరుణాకర్, జాయింట్ సెక్రెటరీ బండి శ్రావణ్, ఆర్గనైజర్ సెక్రెటరీ ఆకునూరి రాజు, చాతర బోయిన నగేష్, కోశాధికారి తాళ్లపల్లి ఉదయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు...

# బాధిత కుటుంబానికి ఆర్ధిక సహాయం



**వర్దన్నపేట ప్రతినిధి, నవంబర్12(తరంగాలు):** భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యం చాటుకున్నారు ఇల్లంద గ్రామ యువకులు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుంకరి శ్రీనివాస్ కుటుంబానికి మంగళవారం వైద్య ఖర్చుల నిమిత్తం 25000 ఆర్థిక సహాయం అందజేశారు.వర్దన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన సుంకరి శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలిచేందుకు 2010-11 పదవ తరగతి నరేంద్ర పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు తన స్నేహితుడు సుంకరి ప్రశాంత్ తండ్రి శ్రీనివాస్ చికిత్స కోసం రూ.25000 వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సుంకరి నాగరాజు, బొమ్మరబోయిన బాలకృష్ణ,ఎలుక రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వరిగడ్డి దగ్ధం




రఘునాథపల్లి, నవంబర్12,(తరంగాలు)
ట్రాక్టర్ లో వరిగడ్డి తీసుకొస్తుండగా ప్రమాదవ శాత్తు విద్యుత్ తీగలు తగిలి వరిగడ్డి దగ్ధమైన సంఘటన రఘునాథపల్లి మండలంలోని వెల్దిలో గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దాసన్నగూడెం గ్రామానికి చెందిన నకీర్త అనిల్ వెల్ది గ్రామంలోని పంట పొలాల నుండి దాసన్నగూడెం ట్రాక్టర్ లో వరిగడ్డి తీసుకెల్లుతున్నారు. ఇదే క్రమంలో గడ్డిలోడుతో వస్తున్న ట్రాక్టర్ వెల్ది సమీపంలో విద్యుత్ తీగలకు తగలడంతో మంటలు లేచి వరిగడ్డికి అంటుకున్నాయి. గమనించిన స్థానికులు పోలీసుస్టేషన్, ఫైర్ స్టేషన్ కు ఫోన్ ద్వారా సమచారం అందించారు. విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది, స్థానిక ఎస్సై నరేష్ యాదవ్ సంఘటన స్థలం వద్దకు చేరుకొని మంటలు అర్పిడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వరిగడ్డిని తరలించే సమయంలో రైతులు ట్రాక్టర్ లో గడ్డిని ఎత్తుగా తీసుకెల్లరాదని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు...

## మృతురాలి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ నగేష్ ఆర్థిక చేయూత



తరంగాలు, ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగారపు చంద్రయ్య భార్య మారెమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి వారి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్ఫూర్తితో వారి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహచారి,పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్, నాయకులు పంజాల నర్సయ్య,ఎద్దు వెంకన్న,కొండపల్లి ముత్యాలు, జన్నాయికోడె యుగంధర్,కోరే కనకయ్య, ఎలగంధుల శ్రీను, వరికుప్పల శేఖర్, తవిటీ రాజు,చిత్తర్ల అనిల్, గుండేగాని కిరణ్, తొండల అనిల్, పోలెపాక గణేష్,రాచమల్ల ప్రసాద్, లోడి మహేష్, ఇంజమూరి నర్సింహ,గట్టు శ్రీను,గంధమల్ల జగన్, గట్టు రాముకు,కదిరే నర్సింహ, జేరిపోతుల ప్రశాంత్,చెరుకు రాములు, గంగారపు పరుషరాములు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ విద్యపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**-సదస్సులో పాల్గొన్న ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు యెల్లంలా సంజీవరెడ్డి**




తరంగాలు, ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఫండర్ కె.లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ విద్య పై విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. వారు మాట్లాడుతూ మనమందరం కూడా వాతావరణ కాలుష్యానికి కారణము అవుతున్నాము కావున రేపటి భవిష్యత్ తరాలకు జీవితం ఉండాలి అంటే మనము పర్యావరణాన్ని కాపాడుకునేందుకు చేతన్యవంతులై ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడాలని ప్లాస్టిక్ మరియు పర్యావరణ కాలుష్యానికి కారణము అవుతున్న వస్తువులను వాడవద్దని వాటిని పూర్తిగా నిషేధించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండర్ రవీందర్ , ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ,మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ,ఆత్మకూరు పిఎసిఎస్ వైఎస్ చైర్మన్ గంధమల జహంగీర్ , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను అరిగోస పెడుతున్న రేవంత్ సర్కార్




**-వడ్ల కొనుగోలులో మిల్లర్లతో కుమ్మక్కైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం**
**-ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు**
**-బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**

పాలేరు ఆర్సీ,నవంబర్12(తరంగాలు):
వడ్ల కొనుగోల్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులను అరిగోస పెడుతున్నారని,వారి గోడు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టదా అని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం కూసుమంచి మండలం పాలేరులోని దాన్యం కొనుగోలు కేంద్రాలను బిజెపి నాయకులు,కార్యకర్తలతో కలిసి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి సందర్శించి, ధాన్యం కాంటాల కోసం ఎదురు చూస్తున్న రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కాంటా పూర్తి అయిన తర్వాత ట్రక్ చిట్ ఇవ్వడంలేదని శ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన ఐకెపి వ్యవసాయ అధికారులను ఈ విషయం పై నిలదీశారు.ఐకెపి సిబ్బంది మేము ట్రక్ చిట్ లను మిల్లర్కు ఇస్తున్నామని, రైతులకు ఇవ్వడం లేదని, చెప్పగా శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రమంతా ఇదే పరిస్థితి నెలకొని ఉన్నదని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వడ్లకు 2320 రూపాయలు మద్దతు ధర ఇచ్చి హమాలీ గోనెసంచులు సుతినిపోన ట్రాన్స్పోర్ట్ కొనుగోలు కేంద్రం యొక్క ఏజెన్సీకి కమిషన్ ఇస్తున్నప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా వ్యవహరిస్తున్నదన్నారు.సాక్షాత్తు మంత్రి నేతృత్వం వహిస్తున్న నియోజకవర్గంలోని తూకం పూర్తయిన తర్వాత ట్రక్ చిట్ ను ఎందుకు ఇవ్వడం లేదో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు అన్యాయం చేస్తే బిజెపి సహించదని వెంటనే దిద్దుబాటు చర్యలు ప్రారంభించక పోతే బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమ బాట పడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెళ్ళపల్లి నరేందర్రావు, బిజెపి పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం,హాటియా నాయక్ ,బిజెపి మండల అధ్యక్షులు బజ్జూరు మల్లారెడ్డి, పాగర్తి సుధాకర్,బొడ్డుపల్లి ప్రసాద్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్, దాసరి వెంకటేశ్వర్లు,పొన్నం ఉపేందర్ నాయుడు నల్లమాస్ శ్రీనివాస్,నరేష్ మట్టె రాములు,గుండ ఉపేందర్ రెడ్డి ,చెరుకుపల్లి వెంకటేష్ ,ఉపేందర్ ,లంక పెల్లి సాగర్ ,కోరుట్ల వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ విద్యా సాధనకై పోరాడుదాం..

**-ఏ ఐ ఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**




మిర్యాలగూడ ఆర్సీ,నవంబర్ 12 (తరంగాలు)
శాస్త్రీయ విద్య సమ సమాజ స్థాపనకై, ఆధిపత్య, అనువాద మరియు విద్యా కాషాయకరణను వ్యతిరేఖంగా పోరాడాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు మంగళవారం రోజు యాదగిరిపల్లి మిర్యాలగూడ ఏ ఐ ఫ్ డి ఎస్ కార్యాలయంలో ఏ ఐ ఫ్ డి ఎస్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులుపోతుగంటి కాశి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున హాజరై మాట్లాడుతూ విద్యాలయాల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించుటకై, సమాజంలో ఉన్న అసమానతలు తొలగిపోవాలని, సమ సమాజ స్థాపనకై,ప్రైవేటు,కార్పొరేట్ విద్యా వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దోపిడి, పీడన లేని సమాజానికై, కుల,మత,లింగ భేదాలు లేని సమాజానికై ఉద్యమించాలన్నారు. విద్య, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలో, వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటమే మార్గమన్నారు. స్కాలర్ షిప్స్ రియంబర్స్ మెంట్, ఫెలోషిప్స్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలంటే విద్యార్థి ఉద్యమాలను ఉదృతం చేయాలని వారు అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలు నిర్మించి, పెంచిన కాస్మోటిక్ మెస్ చార్జీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ హాస్టల్స్ లొ సందర్శనలు చేయాలనీ, ఏ ఐ ఫ్ డి ఎస్ సభ్యత్వం పూర్తి చేయాలనీ నిర్ణయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ ఏ ఐ ఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి వస్కుల భరత్, జిల్లా కమిటీ సభ్యులు ఇమనియల్, సందీప్, వెంకటేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాల మంజూరు

**-ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగొద్దు**
**-తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**





వరంగల్ ప్రతినిధి, నవంబర్12(తరంగాలు):
రుణ మాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు సూచించారు.జిల్లా సహకార కేంద్ర ప్రధాన కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆదార్ లు గా ఉన్న ఎర్రర్ లను ప్రభుత్వ అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలన్నారు.నిర్దేశించిన టార్గెట్స్ అన్నింటిని గడువులోగా సాధించాలని,ప్రతి నెల వారిగా వ్యక్తిగత పెర్ఫార్మన్స్ ఇంప్రూవ్ అవ్వని యెడల తగిన చర్యలు తీసుకోవాలని సీఈఓ ను ఆదేశించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ అర్ధ సంవత్సరం కూడా ముగింపు దశకు వస్తున్నందున నిబంధనల ప్రకారం రికవరీ చేసి ప్రతి బ్రాంచి 5% లోపు ఎన్పిఏ ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.నిర్దేశించిన రబీ పంట రుణాలను విడుదల చేయాలని,పాక్స్ల ద్వారా దాన్యం కొనుగోలు చేస్తున్న కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా, రైతులకు తగిన ఏర్పాట్లు చేసేలా చూసుకోవాలని ఆదేశించారు. సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న రుణాలను కూడా లీగల్ గా కవర్ చేసి రికవరీ చేసి సంఘాలను పటిష్టం చేయాలన్నారు. లోన్ రికవరీ, పాలసీ మార్గదర్శకాలపై, డిపాజిట్స్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం డిసిసిబి బ్యాంకు నుండి 5 లక్షల ఋణము పొంది చనిపోయిన ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన రైతు మజ్జిగ వెంకటనారాయణ కుటుంబానికి వచ్చిన ఇన్సూరెన్సు మొత్తమును వారి కుటుంబానికి చైర్మన్ అందజేశారు.ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, జిఏం ఉషా,డీజీఎం అశోక్, ఏజిఎంలు మధు, గొట్టం స్రవంతి,కృష్ణ మోహన్, గంప స్రవంతి, బోడ రాజు,వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మొండి చేయి చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం

-నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

-మళ్లీ గెలిస్తేనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అని చెప్పిన రేవంత్ సర్కార్



**నర్సంపేట ఆర్సీ,నవంబర్12(తరంగాలు):** ఎన్నికల ముందు జర్నలిస్టులకు కల్లబొల్లి మాటలు చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు.మంగళవారం నర్సంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిమాట్లాడుతూ కేసిఆర్ కేటాయించిన ఇండ్ల స్థలాలనే ఇప్పుడున్న ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసిన జర్నలిస్టులకు నిరాశే మిగిలిందన్నారు. రెండో విడత ఇండ్ల స్థలాలను రెండవసారి అధికారంలోకి వస్తేనే ఇస్తాం అని చెప్పడం జర్నలిస్టులను మోసం చేయడమేనని అన్నారు. నర్సంపేటలో జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్ల స్థలాలను ఇప్పటికీ వారికి ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సంపేట నియోజకవర్గంలో మున్సిపాలిటీ తో పాటు అన్ని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించడం జరిగిందని గుర్తుచేశారు. ఇండ్ల నిర్మాణాల కోసం 7 కోట్ల 50 లక్షల నిధులతో టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి చేసినమని,అగ్రిమెంట్ దశలో ఆపింది ఎవరు అని ప్రశ్నించారు. జర్నలిస్టులో ప్రజలకు ప్రభుత్వాలకు రాజకీయ పార్టీలకు వారధిగా పనిచే స్తారు వారి పట్ల రాజకీయ కక్ష చూపడం తగదన్నారు.నర్సంపేటలో కూడా జర్నలిస్టులకు రెండవసారి గెలిచిన తర్వాతనే ఇళ్ల స్థలాలు ఇస్తారా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో జర్నలిస్టలకోసం కేటాయించిన ఇండ్ల స్థలాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులతో సహా అన్ని వర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు.

# కెసిఆర్ అవినీతి అక్రమాలపై సిబిఐ విచారణ చేపట్టాలి

-టిఆర్ఎస్(డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ డిమాండ్

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** కెసిఆర్ అవినీతి అక్రమాలను తెలంగాణ ప్రజలకు వివరించడానికి డిసెంబర్ 6వ తేదీన భద్రాచలం నుండి పాదయాత్రను ప్రారంభిస్తున్నామని టిఆర్ఎస్(డి) పార్టీ అధ్యక్షులు నరాల సత్యనారాయణ అన్నారు. తెలంగాణ 33 జిల్లాలలో కూడా పాదయాత్ర చేస్తామన్నారు.కెసిఆర్ 10 సంవత్సరాల పరిపాలన కాలంలో తెలంగాణలో విధ్వంసం జరిగినది. కాళేశ్వరం ప్రాజెక్టులో వేలకోట్ల అవినీతి జరిగింది.చత్తీస్గడ్ విద్యుత్ ఒప్పందంలో వేలకోట్ల అవినీతి జరిగింది.భూ బదలాయింపులలో వేల కోట్ల అవినీతి జరిగింది.కెసిఆర్ కుటుంబం విదేశాలలో వేల కోట్ల పెట్టుబడులు పెట్టారు.వీటన్నిటిపై సిబిఐ,ఈడి ,ఏసీబీ,ఇన్కమ్ టాక్స్ అధికారులు సమగ్ర దర్యాప్తు




చేయాలని డిమాండ్ చేస్తున్నాం.అక్రమ కేసుల్లో ఇరుక్కున్న అధికారులు కేసీఆర్ పరిపాలన ముగిసిన తర్వాత విదేశాలకు పారిపోయారు.వాళ్లకు గ్రీన్ కార్డులు కూడా వచ్చాయి.అదేవిధంగా ఈ పది సంవత్సరాల కాలంలో లక్ష ఉద్యోగాలు భర్తీ చేయలేకపోయారు.నిరుద్యోగం పెరిగింది.పేదరికం పెరిగింది. ఆదాయసమానతలు పెరిగాయి.డబల్ బెడ్ రూమ్ ఇల్లు లేవు.ఆదివాసి పంట భూములను అటవీ శాఖ అధికారులతో కలిసి సర్వనాశనం చేశారు.దళిత బందు లేదు,గిరిజన బందు లేదు. బీసీ బందు లేదు.ఫోన్ టాపింగులు జరిగాయి.ఆఫీసుల్లో అరాచకత్వం రాజ్యమేలింది.కుటుంబ పాలన కొనసాగింది. వేలకోట్ల రూపాయల అవినీతి జరిగింది. వీటన్నిటిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కంచర్ల మంజూష,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మైల సురేఖ, రాష్ట్ర కార్యదర్శి పోచబోయిన రేఖ, రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తపల్లి శారద, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మందా లావణ్య,వల్లూరి శ్రీలత, గద్దెల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర చెల్లింపులో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-మద్దతు ధరపై రైతులకు అవగాహన కల్పించాలి

-ప్రైవేటు వ్యాపారులకు నోటీసులు జారీ చేసి లైసెన్స్ రద్దు చేయాలి

-ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని,పత్తి పంటకు మద్దతు ధర కంటే తక్కువ చెల్లించే చర్యలను సహించేది లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్,ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా పత్తిని రైతుల వద్ద నుండి మద్దతు ధర కంటే తక్కువగా చెల్లించి కొనుగోలు చేసినట్లు తెలిసి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి పంటకు లభిస్తున్న ధర మొదలగు వివరాలను కలెక్టర్ రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,మార్కెట్ లో పత్తి పంట తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయరాదని,ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిపారు.పత్తి పంట తేమ శాతం పరిశీలించి 12 శాతం వరకు ఉంటే మద్దతు ధర చెల్లించాలని తెలిపారు.తేమ శాతం పరిశీలించకుండా రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు పత్తి పంట కొనుగోలు చేయడం దారుణమని,దీనిని అరికట్టేందుకు మార్కెటింగ్ శాఖ అప్రమత్తంగా ఉండాలని, మద్దతు ధర కంటే తక్కువకు పంట కొనుగోలు చేసేందుకు వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు.నిబంధనలను పరిశీలించకుండా రైతులను మోసం చేస్తూ కొనుగోలు చేయడాన్ని కలెక్టర్ తీవ్రంగా తప్పుపట్టారు.రైతులకు మద్దతు ధరపై అవగాహన కల్పించాలని,ఒక రెండు రోజులు ఆరబెట్టుకొని వస్తే మద్దతు ధర లభిస్తుందని తెలిపాలని,లేదా పంట ఇప్పుడే అమ్మాలంటే నిబంధనల ప్రకారం ధర చెల్లించాలని, ఇష్టానుసారం తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయడానికి వీలు లేదని కలెక్టర్ వ్యాపారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డులో ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసే ప్రతి పంట ప్రక్రియను మార్కెటింగ్ అధికారులు నిరంతరం పరిశీలించాలని, రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని, తేమ శాతం దానికి అనుగుణంగా ఉండే ధర వివరాలను రైతులకు తెలియజేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులకు ఆదేశించారు. రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకు పంట కొనుగోలు చేసిన ప్రైవేట్ వ్యాపారులకు నోటీసులు జారీ చేయాలని,తేమ శాతం ప్రకారం రైతులకు ధర చెల్లించని పక్షంలో లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు.మార్కెట్ యార్డులో అవసరమైతే అదనంగా పది మంది సిబ్బందిని తేమ శాతం పరిశీలనకు విధులలో చేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ.అలీం,మార్కెట్ అధికారులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సింగపురం ఇందిర జన్మదిన వేడుకలు



**స్టేషన్ ఘనపూర్,నవంబర్12(తరంగాలు):** కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర పుట్టిన రోజు వేడుకలు మంగళవారం పండుగలా జరిగాయి.స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని చౌరస్తా కూడలి వద్ద కార్యకర్తలు,అభిమానులు కేక్ కట్ చేశారు.అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో మేకల మల్లేష్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.చిల్పూర్ దేవస్థానంలో మండల నాయకులు దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం చిల్పూరు దేవస్థానం సమీపంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.వేలూరు మండల కేంద్రంలో సీనియర్ నాయకులు సద్దాం హుస్సేన్ కళాకారులకు ఇందిరా పేరు మీద డప్పులు పంపిణీ చేసి,అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ధర్మసాగర్ మండలం రాంపూర్ గ్రామంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీసీపీ రాజమహేంద్ర నాయక్



**రఘునాథపల్లి, నవంబర్12,(తరంగాలు)** రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు.కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యాలను పరిశీలించి తూకం సంచులు 41కిలోలు దాటవద్దని హెచ్చరించారు. ఐకెపి సెంటర్ కు తెచ్చిన ధాన్యం తేమా శాతం వచ్చేవరకు ఆరబోయాలని తాలు లేకుండా ధాన్యాన్ని శుభ్రం చేయాలని రైతులకు సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతుల ధాన్యం తూకం వేసిన వెంటనే మిల్లులకు పంపించి రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా నిర్వాహకులు చొరవ తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ ఏసిపి భీమశర్మ, స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## హమాలీల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తాం

-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :** పాల్వంచలో పనిచేసే హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐ ఎన్ టి యు సి హమాలీ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు.స్థానిక వర్తక సంఘం భవనంలో జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ హమాలీలు వినియోగదారులతో వ్యాపారస్తులతో సఖ్యతతో ఉండి,వారికి సహకరించాలన్నారు.హమాలీ సంఘ పరమైన సమస్యలే కాకుండా,వారి వ్యక్తిగత సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం,ఎస్ వి ఆర్ కె ఆచార్యులు,మాలోత్ కోటి,ధర్మసోత్ ఉపేందర్,హమాలీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార సర్వే ఫామ్ లను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలి

-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై పర్యవేక్షణ

-జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్





**జనగామ జిల్లా బ్యూరో, నవంబర్ 12(తరంగాలు):** సమగ్ర కుటుంబ సర్వేను జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తుండగా సర్వే నిర్వహణ తీరును జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగ ఎన్యూమరేటర్లు సర్వే చేసే విధానాన్ని,అడిగే ప్రశ్నల తీరును,సర్వే ఫామ్ లో కుటుంబాల వివరాల నమోదును క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ ఎలాంటి తప్పులు లేకుండా కుటుంబాల వివరాలను నమోదు చేయాలన్నారు. అదే విధంగా సర్వే ప్రక్రియను వేగవంతం చేసి,నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని తెలిపారు. అనంతరం అదే మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను తనిఖీ చేసి,ఏరోజుకారోజు ఎన్యూమరేషన్ బ్లాకుల వారీగా సేకరించిన సమాచార సర్వే ఫార్మ్ లకు పటిష్ట భద్రత కల్పించాలని సూచించారు. ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ వెంట తహసిల్దార్ ప్రకాష్ రావు,ఎంపిడిఓ మల్లికార్జున,ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి





-కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు ఏర్పాటు చేయాలి

-ధాన్యం కొనుగోలు కేంద్రాల పై మండలాల వారిగా అధికారులతో సమీక్ష చేసిన అదనపు కలెక్టర్లు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులతో కొనుగోలుకు సంసిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ,పి. శ్రీనివాస రెడ్డి లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మండల తహసిల్దార్లు,ఎంపిడిఓ లతో ధాన్య కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అదనపు కలెక్టర్లు సమీక్షించారు. మండలాల వారిగా ధాన్య కొనుగోలు కేంద్రాలు, సన్న, దొడ్డు రకాల కొనుగోళ్ళకు ఎన్ని కేంద్రాలు, కేంద్రాలకు సరిపోను స్థల లభ్యత, వసతులు,పరికరాలు అన్ని ఉన్నవి, ధాన్యం కొనుగోలుకు వస్తుందా, సమస్యలు ఉన్నాయా అదనపు కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు జిల్లాలో 288888.78 ఎకరాల్లో వరి సాగుచేయగా, 664444.2 మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా ఉన్నట్లు వారు అన్నారు. మొత్తం 324 ధాన్య కొనుగోలు కేంద్రాల ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 31008 ఎకరాల్లో వరి కోతలు జరగగా, 25672 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరినట్లు అదనపు కలెక్టర్లు అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం 24 గంటల లోపు సంబంధిత మిల్లుకు రవాణా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు అందుబాటులో ఉండాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల పై రైతులకు అవగాహన కల్పించాలని,తేమ శాతం,తాల్ సరిచూసుకొని ధాన్యం కేంద్రాలకు తెచ్చే విధంగా చైతన్యపరచాలని తెలిపారు. రోడ్లపై ధాన్యం ఆరబోతపై ప్రమాదాలు జరగకుండా, ప్రజల రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. యాక్టివిటీ కేంద్రాల మార్పులు, చేర్పులు ఉంటే వెంటనే మా దృష్టికి తేవాలని అదనపు కలెక్టర్లు అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల తహశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం మృదేహంతో సూర్యాపేట రహదారి పై ధర్నా







**జనగామ బ్యూరో /లింగాల గణపురం, నవంబర్ 12(తరంగాలు):** న్యాయం కోసం మృతదేహంతో సూర్యాపేట రహదారిపై మంగళవారం ధర్నా జరిగింది. జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నెల్లుట్ల బైపాస్ రహదారి పై మృతదేహంతో బంధువులు ధర్నాకు దిగారు. సోమవారం ఉదయం 8 గంటలకు వాహనం ఢీకొని శివరాత్రి రాములమ్మ అనే మహిళా మృతి చెందింది తమ కుటుంబనికి న్యాయం చేయాలని కోరుతూ రాములమ్మ కుటుంబ సభ్యులు, బంధువులు,నెల్లుట్ల గ్రామస్తులు పెద్ద ఎత్తున రహదారి పై ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న లింగాల గణపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## ఢిల్లీ ప్రెస్ మీట్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో ఎంపీ రవిచంద్ర





**న్యూ ఢిల్లీ,నవంబర్ 12(తరంగాలు):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి,విప్ దీవకొండ దామోదర్ రావులతో కలిసి ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ సోమవారం సాయంత్రం దేశ రాజధాని ఢిల్లీ వెళ్లి కేంద్ర గృహ నిర్మాణ,పట్టణాభివృద్ధి శాఖల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో భేటీ అయిన విషయం తెలిసిందే. కేటీఆర్ ఢిల్లీ వసంత విహార్ లోని పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిల అధికార దుర్వినియోగాన్ని ఎండగట్టారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు,మాజీ ఎంపీలు బడుగుల లింగయ్య యాదవ్,బాల్క సుమన్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలి

-నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్





**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 12(తరంగాలు):** నెక్కొండ మండల కేంద్రంలో భవాని ఇండస్ట్రీస్ దుర్గా కాటన్ మిల్లులను నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు పత్తి రైతుల సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సీసీఐ అలాగే మిల్లుకు సంబంధించిన ప్రతినిధులు రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని సూచించారు. రైతులు కూడా తమ పత్తిని సిసిఐ నిబంధనల ప్రకారం తీసుకురావాలని తెలియజేశారు. మిల్లులో ఉన్న వే బ్రిడ్జిలను పరిశీలించి సక్రమంగా తూకం వేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సీసీఐ అధికారులకు,మిల్లు యాజమాన్యాలకు సూచించారు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత



**నల్లబెల్లి,నవంబర్ 12 (తరంగాలు):** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న లారీని అదుపులోకి తీసుకున్నట్లు నల్లబెల్లి ఎస్ఐ ప్రశాంత్ బాబు తెలిపారు. ఎస్సై ప్రశాంత్ బాబు తెలిపిన వివరాల ప్రకారం నల్లబెల్లి మండలం రుద్రాగూడెం గ్రామ జాతీయ రహదారి 365 మీదుగా రేగొండ నుండి నర్సంపేట కు ఇసుకను తరలిస్తుండగా, పెట్రోలింగ్ నిర్వహిస్తున్న నల్లబెల్లి పోలీసులు టీఎస్ 25 టి 3546 నెంబర్ గల లారీని ఆపి పరిశీలించగా ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఇసుకను తరలిస్తున్న లారీ తో పాటు డ్రైవర్ దేవరకొండ సందీప్ ను పట్టుకుని నల్లబెల్లి పోలీసస్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. లారీ డ్రైవర్ . దేవేందర్,ఓనర్ అంకం రాజేందర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ బాబు తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ ఏ .రవీందర్ కానిస్టేబుల్ పి. వేణు.కే. రమేష్ ఉన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# వ్యవసాయ మార్కెట్ లో అందరూ ఆరోగ్యంగా ఉండాలి





**-జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్**

**జనగామ బ్యూరో, నవంబర్ 12(తరంగాలు):** జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మరియు అర్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికవర్,శరత్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ వారి సహకారంతో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ జనగామ మార్కెట్లో రైతులు, హమాలీలు, ట్రేడర్స్, అడ్తిదారులు,దడువాయిలు మరియు మార్కెట్ సిబ్బంది అందరు ఆరోగ్యంగా ఉండా లనే ఉద్దేశంతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లుగా చెప్పారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరా లు నిర్వహిస్తామని అన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని మార్కెట్ కు వచ్చే రైతులతో పాటు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొట్ల నర్సింగరావు, నీల మోహన్,భూక్యారెడ్డి శ్రీలత రెడ్డి, తోటకూరి రమేష్ యాదవ్,బానోతు బన్సీ నాయక్ ,బంధ కుమార్,అర్తి అసోసియేషన్ అధ్యక్షులు మా శెట్టి వెంకన్న,గౌరవ అధ్యక్షులు భూస్స లింగమూర్తి,గోవింద్ కాసం సురేష్ కృష్ణారెడ్డి దారం అశోక్ శిరివిరాల ఉపేందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి ,రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి చందు నాయక్,కిసాన్ మోర్చా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మోట శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ నాయకులు రఘుగౌడ్,ప్రభాకర్,ప్రకాష్ యాదవ్,నిఖిల్,పృథ్వీరాజ్, నవీన్,అర్వింద్, దడువాయిలు, హమాలీలు మరియు రైతులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాఉపాధ్యక్షులుగా చెరుపల్లి సిద్దులు నియామకం

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



అరవై యేండ్ల ప్రజల ఆకాంక్ష తెలంగాణ ప్రజల సామూహిక పోరాటంతో ఫలించింది,యావత్ తెలంగాణ నీళ్లు, నిధుల, నియమకాల కోసం గోసబడ్డది తొలి దశ పోరాటంలో 365 మంది పోలీసు కాల్పుల్లో అమరులు, వేలాది మందికి గాయాలు,జైళ్ళ పాలైనవారు ఎందరో ఉమ్మడి రాష్ట్రంలో అణిచివేతకు అనాధారణకు గురైన తెలంగాణ ప్రజలు మలిదశ ఉద్యమంలో ఏ కోన్ముఖంగా కదిలారు. 1990ల రెండవ అర్ధ భాగంలో ప్రారంభమైన తెలంగాణ జన సభ కార్యక్రమాలలో చెరుపల్లి సిద్ధులు క్రియాశీల కార్యకర్తగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేక ప్రాంతాలలో తన కార్యాచరణను కొనసాగించారు. జేపీసీలలోను ఇతర అనేక సంఘాలతో కలిసి రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో కొనసాగినారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాత నీళ్లు,నిధులు, నియామకాల సమస్య యధావిధి గానే ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నట్టు ఉన్నది. పది సంవత్సరాల గత ప్రభుత్వము తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఉన్నట్టుగానే, ఉద్యమకారులను ఉపయోగించుకొని కరివేపాకులా వాడుకున్న తీరు భవిష్యత్తు అంధకారం చేసింది. ఉద్యమకారుల జీవితాలను నామమాత్రంగా కూడా పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ కళాకారుల సాహితివేత్తల కృషి గణనీయమైనది. కానీ ప్రభువులు వారిని గాలికి వదిలేసిన తీరు క్షమించరానిది. గత ఆరు సంవత్సరాల నుండి డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వాన కొద్ది మందితో ఉద్యమకారుల హక్కుల సాధన కోసం ప్రారంభమైన ఉద్యమం నేడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఉద్యమకారుల ఆకాంక్షలను ప్రజల ముందు,పాలకుల ముందు పెట్టడంలో సఫలీకృతమైంది. మన రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ప్రణాళికలో ఉజమకారుల ఆకాంక్షలను నమోదు చేయించడంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం విజయం సాధించింది. తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన కోరికలను రాష్ట్ర ప్రభుత్వం తీర్చాలని వారు అన్నారు. ఈ విధంగా ఉద్యమకారుల కోసం డాక్టర్ చీమ శ్రీనివాస్ అహర్నిశలు కృషి చేస్తున్న దానికి తోడుగా సిద్ధులు లాంటి ప్రముఖ ఉద్యమ నాయకులుగా రావడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో గంధమల్ల బాలయ్య జిల్లా అధ్యక్షులు, జోగు అంజయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు, శీలం స్వామి రాష్ట్ర కో కన్వీనర్,ధరావత్ చంద్రభాను నాయక్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ,ఉమ్మడి జిల్లాల మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, మారగోని శ్రీనివాస్ గౌడ్,బత్తిని రవి, ఎక్కలదేవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో మతోన్మాదంతో కొనసాగుతున్న బిజెపి






**-ప్రభుత్వం ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసి మత విద్వేశాలు రెచ్చగొడుతుంది**

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం అర్బన్ మండల 9వ మహాసభ కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ కొత్తగూడెం గ్రామంలో షేక్ మీరా సాహెబ్ ఎర్రబోయిన గోవిందరావు బొడ్డు పద్మ అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభలో సి.పి.ఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ....ఈ దేశం మార్పు ఎర్రజెండా తోనే ఉంటుందని ప్రజల కష్టనష్టాలను తీర్చాలన్న వారి యొక్క జీవనస్థితిగతులను మార్పు రావాలన్నా ఈనాటి పరిస్థితుల్లో ఎర్రజెండానే ఈ పరిస్థితులకు,ఈ సమాజ మార్పుకి దోహదపడుతుందని అన్నారు. ఈరోజు ఈ దేశంలో మతోన్మాదంతో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసి మత విద్దేశాలు రెచ్చగొట్టి ప్రజలను కష్టాల కొలిమిలోకి నెట్టేసి బడా బూర్జోవా వ్యాపారుల లాభం కోసం పనిచేస్తుందని పేద ప్రజలను మధ్యతరగతి ప్రజలను వారి యొక్క జీవన విధానాన్ని దిగజార్చి విధానంగా ఆర్థిక అసమానతలను పెంచి పోషిస్తుంది పెట్టుబడుదారి వ్యవస్థను కొనసాగిస్తూ బూర్జహాలకు లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం పని చేస్తూ రాష్ట్రాల యొక్క హక్కులను భంగం కల్పిస్తూ ఈరోజు బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందని కొని ఆడారు భవిష్యత్ కాలంలో ప్రజలు మరింత చైతన్య గురించి ప్రజా పోరాటాల ద్వారా వారి యొక్క సమస్యలను పరిష్కార దిశగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ఆర్థిక విధానాల్ని వ్యతిరేకంగా ప్రజా సమూహంతో పెద్ద ఎత్తున ఎర్రజెండా నాయకత్వన పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్ కళ్యాణ వెంకటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ విష్ణ దొంగల తిరుపతిరావు నవీన్ రెడ్డి బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి ముధం శ్రీనివాసరావు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ ప్రజానాట్యమండలి కార్యదర్శి సదానందం తదితర జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు మహాసభ అనంతరం కార్యదర్శిగా కామ్రేడ్ బత్తిని ఉపేందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల కమిటీ 21 మందితో ఎన్నుకున్నారు.

## 24న కమ్మ మహాజన సంఘం వనభోజనం మహోత్సవం

**-అంగరంగ వైభవంగా వెలుగుమట్ల పార్కు లో**

**-రాజకీయాలకు అతీతంగా అందరికీ ప్రేమ పూర్వక ఆహ్వానం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వనభోజన మహోత్సవ కార్యక్రమం ఈనెల 24 న వెలుగుమట్ల పార్కులో నిర్వహిస్తున్నట్లు కమ్మ మహాజన సంఘం అందరికీ ప్రేమ పూర్వక పిలుపునిచ్చింది. వెలుగుమట్ల పార్కులో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం చెరుకూరి తోటలో నిర్వహిస్తున్నాము.కానీ ఈసారి వినూత్న రీతిలో తెలంగాణ అటవీ శాఖ పరిధిలో గల వెలుగుమట్ల పార్క్ లో నిర్వహిస్తున్నామని,కమ్మ సామాజిక వర్గానికి సంబంధించిన అందరూ రావాలని ఇది పార్టీలకు అతీతంగా చేస్తున్న వనభోజన ప్రేమవిందని, అదేవిధంగా ఒక పల్లె టూరు వాతావరణం లా ఉండే విధంగా ఆటపాటలతో నిర్వహిస్తామని తెలిపారు. కబడ్డీ,వాలీబాల్, కోకో లాంటివి, ఆడవారికి,మగవారికి ప్రత్యేకంగా ఉంటాయని అన్నారు.ప్రతి ఏరియా నుంచి బస్సు సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు.వెలుగుమట్ల పార్కును సందర్శించి అటవీశాఖ అధికారుల సహకారాన్ని కోరారు.దీనికి అందరూ సహకరించి రాజకీయ పార్టీలను మనసులో పెట్టుకోకుండా విజయవంతం చేయాలని వెలుగుమట్ల పార్క్ లో జరుగుతున్న వనభోజన కార్యక్రమాలు చిరస్థాయిలో నిలిచిపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ మహాజన సంఘ సెక్రటరీ గుడవర్తి నాగేశ్వరరావు, వేజెర్ల సురేష్, రావూరు సైదుబాబు, మిక్కిలినేని నరేందర్, చంద్ర రాంబాబు, నాగళ్ళ లక్ష్మణరావు, తూము శివ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** సత్తుపల్లి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి ని సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.డాక్టర్ ల తో ఆసుపత్రి లో ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇన్ పేషేంట్,ఔట్ పేషేంట్ వివరాలు తెలుసుకొని, ఆసుపత్రి సిబ్బంది పని తీరు,ఆసుపత్రి రికార్డ్స్ పరిశీలించారు.డెవలప్మెంట్ కమిటీ ఎండి ఫయాజ్, మోరీశెట్టి సాంబశివరావు, ఇనపనురి కుమారి ఆసుపత్రి లో అనారోగ్యం కారణం గా వచ్చిన ప్రజలను నేరుగా వారిని కలుసుకొని వారితో ఆరోగ్య వివరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు,ఆరోగ్య శ్రీ గురించి తెలియజేసారు.వైద్యులు పూర్తి స్థాయిలో ఆసుపత్రి లో ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజలు ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆసుపత్రిలో నిత్యం శుభ్రతను పాటించాలని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పేషెంట్లను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్,ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ ఫయాజ్,మొరిశెట్టి సాంబశివరావు,ఇనపనురి కుమారి,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎలాంటి షరతులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి



**నర్సంపేట ఆర్సీ, నవంబర్ 12(తరంగాలు):** తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో మంగళవారం నర్సంపేట ఆర్డిఓ కు మెమోరాండం అందజేశారు.కేంద్ర ప్రభుత్వం పత్తి సీసీఐ ద్వారా ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పత్తి వేసిన రైతులకు కన్నీళ్లు,కడగండ్లు తప్పడం లేదని,మార్కెట్ పత్తిని సీసీఐకి అమ్ముదామంటే అనేక షరతులు విధించి, ఆంక్షల మూలంగా మధ్య దళారిల దోపిడీకి గురికావాల్సిన పరిస్థితి వస్తుందన్నారు.వెంటనే పత్తి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ లు నిర్వహించాలి

**-జిల్లా ఆకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్. గుండ్రాతి సుజన్ తేజ**



**చెన్నారావుపేట,నవంబర్ 12(తరంగాలు):** పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ లను విధిగా నిర్వహించాలని జిల్లా ఆకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ ఉండ్రాతి సుజన్ తేజఅన్నారు. మంగళవారం మండలంలోని మోడల్ స్కూల్, కె.జి.బి.వి .పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల రిజిస్టర్, టీచర్ డైరీ లు,విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు.న్యాస్ మాక్ టెస్ట్ రిపోర్ట్స్ ను పరిశీలించి డిసెంబర్ లో జరిగే న్యాస్ పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులు కు సూచించారు.వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థుల ప్రగతి కి కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు ప్రతి పాఠశాలలో లైబ్రరీ పీరియడ్ ను కేటాహించి విద్యార్థులలో పఠన శక్తి ని పెంపొందించాలని తెలిపారు. అలాగే పాఠశాలలో ఫార్మటివ్ మరియు సమ్మేటివ్ మార్కుల రికార్డ్స్ ను పరిశీలించి త్వరగా మార్కులను ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి,స్పెషల్ ఆఫీసర్ ఎం. జ్యోతి, ఉపాధ్యాయులు జ్యోతి,పల్లవి,సంధ్యారాణి, దేవిక, తేజస్విని,స్వప్న, సుజాత,కవిత తదితరులు పాల్గొన్నారు.

# పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్12(తరంగాలు):** జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ,పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం,గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మండలంలోని రామారం గ్రామంలో నిర్వహించారు.ఈ శిబిరంను ధమ్మన్నపేట పశువైద్యాధికారి డాక్టర్ ఎం రాజేందర్ నాయక్ ప్రారంభించి హాజరైన రైతులను ఉద్దేశించి మాట్లాడారు.లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుడుతాయని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంలో 58 పశువులు రాగా 28 ఎదకు రాని 26 దూడలకు నట్టల నివారణ మందులు 4 గెదేలకు కృత్రిమ గర్భధారణ 13 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపినట్లు తెలిపారు.గాలికుంటు వ్యాది నివారణ టీకాలు పశువులకు వేసినట్టు తెలిపారు.ఈ శిబిరంలో వి.ఏ.దీకొండ సాయిరాం,గోపాలమిత్ర సూపర్వైజర్ వై .రాజేశ్వర్ రావు,గోపాలమిత్రులు మైధం రజిత మల్లెపాక.సంపత్,సుదగోని గోపాల్, గుజ్జరి రాజు,చిలువేరి.నగేష్,గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

# నేడే వర్దన్నపేట ఏఎంసి పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

**-హాజరు కానున్న ఎమ్మెల్యే,ఎంపీ,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్**



**వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్12(తరంగాలు):** వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయగా నేడు పాలక వర్గం చైర్మన్ నరుకుడు వెంకటయ్య తోపాటు వైస్ చైర్మన్,సభ్యులు బాధ్యతలు స్వీకరించనున్నారు.ఈ సందర్భంగా నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు మండలంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు,వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,రాష్ట్ర ఎస్సీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతమ్,టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, వర్దన్నపేట,రాయపర్తి ఐనవోలు మండలాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# తండ్రికి తగ్గ తనయుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి





**-బనుక శివరాజ్ యాదవ్, చెంచారపు బుచ్చిరెడ్డి**



**జనగామ బ్యూరో, నవంబర్ 12(తరంగాలు):** కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు,నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప రెడ్డి తనయుడు యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఘనంగా జరిపారు.జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి తినిపించుకున్నారు. కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడని కొనియాడారు. కార్యకర్తలను ఆదుకోవడంలో ముందుంటాడని అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో యువకులతో ,ప్రజలతో, కలిసిపోయిన విధానాన్ని, కష్టపడిన తీరును గుర్తుకు చేశారు.రాబోయే రోజుల్లో మంచి నాయకుడిగా ఎదిగి జనగామ ప్రజలకు అండగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పిసిసి మెంబర్ చెంచారపు శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బనుక శివరాజ్, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి కౌన్సిలర్ గాదపాక రామచంద్రం, నర్మెట్ట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ,మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు బడికి ఇందిర, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ బోట్లనరసింగ రావు, సోషల్ మీడియా జనగామ జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి,ఈదులకంటి వెంకట్ రెడ్డి, వికలాంగుల సంఘం అధ్యక్షులు మేకల సమ్మయ్య,కిసాన్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మోటే శ్రీనివాస్,అర్షద్ రహమాన్,బృంగి భాస్కర్,కట్ట కృష్ణ, మోర్తాల ప్రభాకర్, ఆముదాల మల్లారెడ్డి,జనగామ పట్టణ మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ ఇస్మాల్, తదితరులు పాల్గొన్నారు.

# యువతను చైతన్య పరచడంలో సాంస్కృతిక సారథి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం





**-కన్న పరశురాములు**

**జనగామ బ్యూరో, నవంబర్12(తరంగాలు):** మనిషికి హాని కలిగించే డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల జోలికి పోకుండా యువకులలో అవగాహన కల్పిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం అని సామాజిక సేవా సారథి, లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. డ్రగ్స్ మహమ్మారీ, సైబర్ నేరాలపై సాంస్కృతిక సారథి కళాకారుల అవగాహన ప్రదర్శనలలో బాగంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పల్లవి మార్గదర్శనం లో మంగళవారం ఉదయం జనగామ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కన్నా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కలాశాల ప్రిన్సిపాల్ పావని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కన్నా మాట్లాడుతు ఇంటర్ చదివే వయసు మన భవిష్యత్ జీవితానికి పునాది స్థానమని ఈ వయసులో మంచి మార్గాన్ని ఎంచుకున్న వారు ఉత్తమ పౌరులుగా రాణిస్తారని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అవగాహన కల్పిస్తూ పల్లెల్లో పట్టణాల్లో విస్తరిస్తున్న గంజాయి, తంబాకు, గుట్కా, డ్రగ్స్ మహమ్మారీనీ అరికట్టాలని, యువత చెడు అలవాట్లకు బానిస కావోద్దనీ,సైబర్ క్రైమ్ పై అప్రమత్తంగా ఉండాలని యువతి,యువకులకు తమ ఆట పాటల ప్రదర్శనలతో అలరింప చేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారుల సంఘ నాయకులు గట్టగల్ల సంజీవ,జనగామ శంకర్ మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి మామ్మారి భారిన పడి,యువకులు మోసపోవద్దని కోరారు. కళాకారులను లెక్చరర్లు రవి ప్రసాద్, వరూధిని అభినందించారు.కలాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టగల్ల సంజీవ, పిన్నింటి రత్నం, బానోత్ గణేష్ జనగామ శంకర్,పన్నీరు శ్రీనివాస్,కారుపోతుల సోమయ్య,కేమిడి కనకరాజు, బీజ్జురి చంద్రశేఖర్, అనపర్తి స్వప్న,రంజాన్ భీ,సల్ల మమత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరి చూపు బీజేపీ వైపు

**-రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం**

**-జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట ఆర్సి,నవంబర్ 12 (తరంగాలు):** ప్రజలందరి చూపు బిజెపి వైపు ఉందని,రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో వెంకటాపురం గ్రామం నుండి పొగాకు శ్రీనివాస్ గౌడ్, ఆయిలాపురం హయగ్రీవ చారి భారతీయ జనతా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం ద్వారా లబ్ధి పొందిన వారితో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోదీ కి పాలాభిషేకం చేశారు .ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మనమందరం కలిసి కట్టుగా పని చేసి రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలిచి నర్సంపేట గడ్డ మీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పథకాలను అందరూ వినియోగించుకోవాలని, అలాగే భారతీయ జనతా పార్టీ ప్రవేశ పెట్టిన అన్ని పథకాల గురించి అందరికి అవగాహన వచ్చే విధంగా అందరు ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెల్పూరి రాజు, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్ గౌడ్, వెంకటాపురం గ్రామ 4వ వార్డు మెంబర్ పొగాకు విఘ్నేష్ గౌడ్, మండల సీనియర్ నాయకులు నుతనకంటి శ్రీను, ఏరుకొండ కరుణాకర్, చీకటి చిరంజీవి, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ గౌడ్, పల్లకొండ శ్రీను, యువ మోర్చ మండల అధ్యక్షలు ఈర సందీప్, గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మగాని రమేష్, దుగ్గొండి మండల నాయకులు పొగాకు దేవేందర్, కక్కెర్ల శ్రీనివాస్, నాగరాజు, మండల నాయకులు,యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అక్రిడేషన్ కమిటీ సభ్యుడు, ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ ను కలిసిన





-జనగామ,వరంగల్ జిల్లాల ఉర్దూ దినపత్రిక పాత్రికేయులు
-విలేకరులందరికీ అక్రిటిడేషన్,హెల్త్ ఇన్సూరెన్స్ కార్డుల తో పాటు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి
-ఉర్దూ పత్రిక సీనియర్ పాత్రికేయులు
-ఎండి జమాల్ షరీఫ్

**జనగామ బ్యూరో, నవంబర్ 12(తరంగాలు):** తెలంగాణ అక్రిడేషన్ కమిటీ సభ్యుడు,ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ ను,జనగామ, వరంగల్,జిల్లాలకు చెందిన ఉర్దూ దినపత్రిక పాత్రికేయులు ఎండి జమాల్ షరీఫ్,ఎస్ఎం సయిద్ తో పాటు ఇతర పాత్రికేయులు మంగళవారం హైదరాబాద్ లో కలిసి సన్మానం చేశారు.అలాగే విలేకరుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు.అక్రిటీడేషన్ కార్డ్స్ జారి విషయంలో జిల్లా మరియు మండల పరిధి లో పనిచేసే విలకర్లకు కొత్త ఆక్రిటిడేషన్ తో సహా పాత కార్డ్స్ ఉన్న వారికి కూడ ఇవ్వాలని వినతి పత్రం ద్వారా కోరారు.ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ద్వారా హెల్త్ ఇన్స్యూరెన్స్ కార్డ్స్ జారి చెయ్యాలని,డబుల్ బెడ్రూమ్ ఇవ్వాలని,చని పోయిన జర్నలిస్టు సభ్యుల కుటుంబాలకు ఆర్ధికపరమైన సహాయం, ఇతర సౌకర్యాలు కల్పించాలని అమీర్ అలీ ఖాన్ ను కోరారు.

# ప్రతిపక్ష పార్టీలకు దిమ్మతిరిగే సమాధానం ఇవ్వాలి



-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

**తొర్రుర్, నవంబర్ 12(తరంగాలు):** కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని,అబద్ధపు ప్రచారాలు చేస్తూ పార్టీపై, ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న ప్రతిపక్ష పార్టీలకు దిమ్మతిరిగే సమాధానం ఇవ్వాలని,అందుకు మీ గ్రామంలో ఉన్న సోషల్ మీడియా కోఆర్డినెటర్లను ప్రోత్సహించండని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.మంగళవారం తొర్రుర్,పెద్దవంగర మండలాల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..తొర్రూరు మండలం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి విచ్చేసిన బ్లాక్, మండల అధ్యక్షులు,అదేవిదంగా వివిధ గ్రామాలనుండి విచ్చేసిన గ్రామ పార్టీ అధ్యక్షులకు,పార్టీ ముఖ్య నాయకులకు,యూత్ నాయకులకు,మహిళ నాయకులకు,సోషల్ మీడియా మిత్రులకు,పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి నమస్కారాలు తెలియజేశారు.గత ఎన్నికల్లో మహిళల పాత్ర చాలా కీలకం, ఈసారి లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందాలంటే మహిళలు కీలక పాత్ర పోషించాలన్నారు.అందుకు గ్రామస్థాయిలో ఉన్న మహిళా నాయకులను ప్రోత్సహించండి,పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలో యూత్ కు మంచి ప్రాధాన్యత ఇస్తున్నారని పక్క నియోజకవర్గాలో ఉన్న నాయకులు చెప్తున్నారు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తూ రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో మన పార్టీ అభ్యర్థుల గెలుపులో మీ పాత్ర చాలా కీలకంగా మారాలని తెలియపరుస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ కోసం మీరు చేస్తున్న త్యాగాలు చూపిస్తున్న ఆదరణ ఇలాగే కొనసాగించాలని, రాబోయే పాలకుర్తి నియోజకవర్గంలో గత అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో చూపిన విధంగా విజయడాంక మోగించి,తొర్రురూ మండలంలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపుకై ప్రతి కార్యకర్త సైనికునివలె నిలబడాలని, ఏ కష్టం వచ్చిన మీ వెంట



మేము ఉంటామని, కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని తెలియపరుస్తున్నాను.అదే విధంగా గ్రామ స్థాయిలో ఉన్న కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇస్తూ, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం లో నాయకత్వం దిశ నిర్దేశం చేసుకుంటూ ముందుకు సాగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను.ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు విజ్ఞప్తి చారిత్రాత్మకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే కులగనణ ఎట్టకేలకు రాష్ట్రంలో ప్రారంభమైంది కులగనణ అనేది బడుగు బలహీన వర్గాల ప్రజలకు అత్యంత ప్రాధాన్యలతో కూడిన అంశమని,ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో కుల గణనపై ఖచ్చితమైన హామీ ఇచ్చారు కులగనన చేపట్టి ఆయా కులాల జనాభాను బట్టి రిజర్వేషన్లు కూడా పెట్టి సామాజిక న్యాయాన్ని సంపూర్ణంగా అమలు చేస్తామని కచ్చితంగా హామీ ఇచ్చారు.కులగనన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ నిర్ణయం తీసుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టింది 85 వేల మంది ఉద్యోగస్తులతో 06 తేదీ నుంచి కులగననకు రంగంలోకి దిగింది.కులగనను దేశానికి ఆదర్శంగా రోల్ మోడల్ గా తెలంగాణ కులగనణ ఉండాలని అన్ని రకాల చర్యలు చేపట్టారాని తెలిపారు.ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రతిపక్ష పార్టీల కుట్రను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలి, అలాగే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని స్థాయిలలో నాయకులు కులగనణ సర్వేలకు పూర్తిగా సహకారం అందించాలి, అటు ప్రజలలో చైతన్యం చేయడంతో పాటు రాజకీయ కుట్రలను తిప్పికొడుతూ కులగరణ ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలి.నవంబర్ 5వ తేదీన హైదరాబాద్ గాంధీయన్ నాలెడ్జ్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో మన రాహుల్ గాంధీ చెప్పిన అంశాలను ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్లాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,క్యాబినెట్ మంత్రుల ఆమోదంతో ప్రతిష్టాత్మకమైన నిర్ణయం తీసుకున్న ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రతి గ్రామంలో ప్రతి ఇంటింటికి ప్రభుత్వ ఎన్యుమరేటర్స్ తో మీరు కూడా వెళ్లి ప్రజలకు అవగాహన అందిస్తూ, ఎటువంటి సందేహాలు సమస్యలు ఉన్న నివృత్తి చేసి ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తీసుకొచ్చేలా పని చేయాలని విజ్ఞప్తి చేశారు.నవంబర్ 06 తారీకు నుండి ఇంటింటికి సమగ్ర కులగనణ హౌస్ లిస్టింగ్ మరియు సర్వే చేయడం ప్రారంభించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల మంచి కోసం తీసుకున్న ఈ కార్యక్రమంలో మీరు ప్రతి గ్రామంలో కార్యకర్తలు పాల్గొనేలా చేయాలని ఆదేశిస్తూ.. అలాగే మీకు ఏదైనా డౌట్స్ ఉంటే అడిగి తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా నవంబర్ 20వ తారీకు దాకా జరిగే ఈ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుకుంటూ ధన్యవాదములు తెలిపారు.

# విద్యార్థుల చేతుల్లోనే సమాజ భవిష్యత్తు

-విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు,షూస్,టై,బెల్టులు పంపిణి చేసిన
-ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి,నవంబర్ 12(తరంగాలు):** సమాజ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లోనే ఉందని,విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని,ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.మంగళవారం రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, షూస్, టై,బెల్టులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి హాజరై విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, షూస్, టై,బెల్టులు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ మాజీ మంత్రి పాలకుర్తి టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు అందించినట్లు తెలిపారు.ప్రతి విద్యార్థి పరిశుభ్రతను పాటిస్తూ నీట్‌గా డ్రెస్ కోడ్ పాటించాలని సూచించారు. ఉపాధ్యాయులు చదువుతోపాటు వినయం, విధేయత,సంస్కారం తదితర సుగుణాల మానవతా విలువలు కూడా విద్యార్థులకు నేర్పించాలన్నారు. విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. అప్పుడే విద్య ఉద్యోగాలలో వారికి మొదటి ప్రాధాన్య ఇస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,బిసి సెల్ మండల పార్టీ అధ్యక్షుడు చెవ్వు కాశి నాథం,ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాజు నాయక్,స్థానిక మాజీ సర్పంచ్ కొదటి దయాకర్ రావు,మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,సంధి దేవేందర్ రెడ్డి,తెరల యాకయ్య,గజవెల్లి ప్రసాద్, చిన్నల రాజబాబు, బసబోయిన సుధాకర్,ఎద్దు రమేష్, యూసఫ్,ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపటి శ్రీనివాస్ రెడ్డి కి ఆహ్వానం



**రాయపర్తి, నవంబర్ 12(తరంగాలు ):** మండలంలోని శివరామాపురం గ్రామానికి చెందిన తాపీ సంఘం నాయకులు ఈ నెల 16 వ తేదీన శివరామాపురం గ్రామ సెంటర్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తాపీ సంఘం జిల్లా మహాసభ జరుగనుంది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొనాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ని వారి నివాసం వద్ద తాపీ సంఘము మండల అధ్యక్షుడు గబ్బేట కొమురయ్య, సంఘము నాయకులు చెడుపాక ప్రభాకర్, కృష్ణ మూర్తి, మహేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం సమావేశనికి రావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బిసి సెల్ మండల పార్టీ అధ్యక్షుడు చెవ్వు కాశి నాథం,మాజీ సర్పంచ్ గజవెల్లి ప్రసాద్, మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, యూసఫ్, ఎల్లస్వామి, బిక్షపతి, బాధ రవి, శివమణి తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం





**-అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి**
**-రాజకీయాలకు అతీతంగా నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు**
**-కళ్యాణ లక్ష్మి,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన**
**-స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**జఫర్గడ్, నవంబర్ 12(తరంగాలు):** పేద ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.మంగళవారం జఫర్గడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జఫర్గడ్ మండలానికి సంబందించిన 30 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 30లక్షల 3వేల 490 రూపాయల విలువగల చెక్కులతో పాటు 34మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 10 లక్షల 5 6వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలవడమే కాదు వారి అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు.అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ల, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయాని అన్నారు.రాజకీయాలకు అతీతంగా నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా పాలన లక్ష్యమని తెలిపారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా పేద ప్రజల సంక్షేమానికి ఆటంకం కలగకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల వెంకన్న కుటుంబానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ పరామర్శ



**కేసముద్రం,నవంబర్ 12, తరంగాలు:** కేసముద్రం పట్టణం కిష్టాపురం కి చెందిన ఇండ్ల(డెకరేషన్)వెంకన్న తండ్రి ఇండ్ల ఐలయ్య అనేక పరిశ్రమలలో,ఫెర్టిలైజర్ షాపులు,ట్రేడింగ్ కంపెనీలలో గుమస్తాగా పనిచేసిన అనుభవం కలిగిన వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఐలయ్య కుమారులు వెంకన్న, అనిల్ కుమార్ లను పరామర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,ఎర్రం శెట్టి అశోక్,శ్రీరాములు,రవి, కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## నర్సరీ పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదు

**-అయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి**



**సిద్ధిపేట,నవంబర్ 12(తరంగాలు):** ఆయిల్ ఫామ్ నర్సరీ పెంపకం లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి అన్నారు. మంగళవారం సిద్ధిపేట రాంగనాయక సాగర్ ప్రాజెక్ట్ దగ్గర వున్న ఆయిల్ ఫాం నర్సరీ ని చైర్మన్ రాఘవరెడ్డి జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా నర్సరీ మొక్కలను పరిశీంచారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ పెంచాలని సూచించారు.

## ఘనంగా సింగపురం ఇందిరా జన్మదిన వేడుకలు



**జఫర్గడ్ నవంబర్13 (తరంగాలు):** మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీనాయకుల ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపూర్ ఇంద్ర జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం రాజయ్య మాజీ జెడ్పిటిసి పట్టుపురి సదయ్య గౌడ్ మాజీ ఉపసర్పంచ్ కంచర్ల యాదగిరి,మండల ఉపాధ్యక్షులు మల్లయ్య,సోషల్ మీడియా నియోజకవర్గం ఇంచార్జి గడపక రాజ్ కుమార్,పట్టపురి విజయ్ గౌడ్, సింగపురం అశోక్,నీలంరమేష్,తాటికల యాకయ్య,మర్రి రమేష్, రడపాక డానియల్,భాస్కర్ శేఖర్,అశోక్,అఖిల్, ఏజాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు వరికెల గోవర్ధన్ మృతి



**నర్సంపేట ఆర్సి,నవంబర్12 (తరంగాలు):** విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన దుగ్గొండి మండలం మందపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రోజు రైతు వరికెల గోవర్ధన్ (50) తన వ్యవసాయ భూమిలో యాసంగి పంట కోసం నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు.ఈ క్రమంలో మోటారు మొరాయించడంతో ఫీజ్ లు సరిచేస్తున్న సమయంలో విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.మృతుడి కుమారుడు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట...

**-మంత్రి కొండా సురేఖ**



**వరంగల్ ప్రతినిధి, నవంబర్12(తరంగాలు):** రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తూ..గొప్ప కార్యాచరణతో ముందుకు సాగుతుందని అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు.మంగళవారం బల్దియా పరిధిలోని 34 వ డివిజన్ లోని శివనగర్ రామాలయంలో బల్దియా సాధారణ (జనరల్) నిధులు రూ. 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి సురేఖ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులకు అధికారులు,ప్రజలు సహకరిస్తేనే అభివృద్ధి పనులు ముందుకు సాగుతాయని మంత్రి కొండా సురేఖ అన్నారు. నేటి వరకు ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ ఎవరి నుంచి ఏమీ ఆశించకుండా సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మంత్రి ప్రశంసించారు. బల్దియా సాధరణ నిధులతో పాటు, దేవాలయాభివృద్ధికి అవసరమైతే దేవాదయ శాఖ నుంచి కూడా నిధులు అందిస్తామని మంత్రి సురేఖ హామీ ఇచ్చారు. స్థానిక మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని మంత్రి భరోసానిచ్చారు.తాను దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక ప్రతీ దేవాలయం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని తెలిపారు. ప్రస్తుతం యాదగిరిగుట్ట దేవాలయం గోపురం స్వర్ణతాపడం పనులు మొదలయ్యాయని,త్వరలో వేములవాడ దేవాలయ గోపురం స్వర్ణతాపడం పనులు మొదలు పెడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేవాలయాల్లో కనీస వసతుల మీద దృష్టి పెట్టకపోవడంతో భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న మహిళలకు ఉచిత బస్సు పథకంతో దేవాలయాలకు వెళ్ళే మహిళా భక్తులు సంఖ్య గణనీయంగా పెరిగిందని,ఆ మేరకు వసతుల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చర్యలు చేపట్టామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో శివనగర్ రామాలయ్యాన్ని వైభవోపేతంగా తీర్చిదిద్దుతామని మంత్రి స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, స్థానిక డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, స్థానిక నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**-ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి**



**జనగామ జిల్లా బ్యూరో, నవంబర్ 12(తరంగాలు):** రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను వేగవంతం చేయాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి అధికారులను ఆదేశించారు. నంగునూరు మండలం నర్మెటలో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను ఆయిల్ ఫెడ్ అధికారులు జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, అధికారులతో కలిసి చైర్మన్ జంగా రాఘవ పరిశీలించారు. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీ, అన్ని వసతులతో కూడిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని నర్మెటలో నిర్మించడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో నూనె ఉత్పత్తి చేయడమే కాదు. రిఫైనరీని పెట్టి ఫైనల్ ప్రొడక్ట్ను ఇక్కడ నుంచే నేరుగా మార్కెట్‌లోకి పంపడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను వేగవంతం చేసి వచ్చే జూన్ వరకు రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి అధికారులను ఆదేశించారు.